ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 06 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 34 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### ఫోన్ ట్యాపింగ్ కేసును
## సుమోటోగా స్వీకరణ

**పలువురికి నోటీసులు జారీ**



హైదరాబాద్,జూన్5: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. మిగతా 2లో..

### మా అసోసియేషన్ నుండి
## నటి హేమ సస్పెండ్



హైదరాబాద్,జూన్5: టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మిగతా 2లో..

# 17వ లోక్‌సభ రద్దు

## ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్
## రద్దుకోరుతూ ప్రధాని రాష్ట్రపతికి లేఖ



న్యూఢిల్లీ,జూన్5: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. మిగతా 12లో..

# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

న్యూఢిల్లీ,జూన్5: ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు మిగతా 12లో..



- మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
- ఎన్డీయే పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
- రాష్ట్రపతిని కలిసి లేఖ అందచేయనున్న నేతలు
- 8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం

# ఏ పదవి దక్కేనో..!?



**రాజగోపాలునికి మంత్రి పదవా.. టిపీసీసీనా..!?**

### కాంగ్రెస్ అధిష్ఠానం రాజగోపాల్ రెడ్డికి ఇచ్చిన మాట నిలుపుకుంటుందా..?

- సీఎం రేవంత్ ఇంటికొచ్చి ఇచ్చిన హామీ నిలుస్తుందా..!
- భువనగిరి ఎంపీని 2.22 వేల మెజారిటీతో గెలిపించిన రాజగోపాల్ రెడ్డి
- పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జిగా అంతా తానై ముందుకు నడిచిన వైనం

సంస్థాన్ నారాయణపురం, జూన్ 05, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి పదవి వస్తుందని ఎదురు చూసినా అప్పట్లో రాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి పదవి లభించడంతో రాజగోపాల్ రెడ్డికి నిరాశ మిగిలింది. రాష్ట్రంలో మరో ఆరుగురు మంత్రులను భర్తీ చేయాల్సి ఉన్న తాత్కాలికంగా వాటిని భర్తీ చేయకుండా వదిలేశారు. మలిదశ మంత్రివర్గ విస్తరణ మిగతా 12లో..

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇప్పటికైనా మంత్రి పదవి లేదంటే టిపిసిసి పదవి అయినా వరిస్తుందా...? అని మునుగోడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అంతా తానై భారీ మెజార్టీతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ అధిష్ఠానం ఆహ్వానించింది. నీవు కాంగ్రెస్ లోకి వస్తే మరికొన్ని ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని నీకు మంత్రి పదవి సైతం ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కాంగ్రెస్లో చేరి తనతో పాటు పలువురు ఎమ్మెల్యేలను గెలిపించగలిగారు.

## మహారాష్ట్రలో బిజెపి వైఫల్యం

### బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా



ముంబై,జూన్5: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన పదవికీ రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను బుధవారం ఆయన బీజేపీ అగ్ర నాయకత్వాన్ని పంపారు. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందని మిగతా 12లో..



### ఖర్గే, సోనియా దిశానిర్దేశంతో
# మంచి ఫలితాలు

## ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం
## అది ఉగాది పచ్చడిలాంటిదని భావిస్తున్నాం

- గతంలో 3సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
- గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా తనదే
- బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది
- ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
- సిఎం రేవంత్‌తో విజేతల భేటీ
- అభినందనలు తెలిపిన పలువురు ఎంపిలు

హైదరాబాద్,జూన్5: ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉగాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్దేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహీనమైన మిగతా 2లో..

### కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపిని
## గెలిపించాయి

**సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,జూన్5: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలే భారతీయ జనతా పార్టీకి ఎక్కువ సీట్లు తెచ్చి పెట్టాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. బీఆర్ఎస్.. బీజేపీకి ఓట్లు పోలరైజ్ కాలేదు.. మిగతా 12లో..



### లోక్‌సభ విజేతల
# రికార్డుల మోత

## అత్యధికంగా మధ్యప్రదేశ్‌లో రికార్డు నమోదు
### పదిలక్షల 8వేల 77ఓట్ల మెజారిటీ సాధించిన లాల్వానీ

**లోక్‌సభ ఎన్నికల్లో బంపర్ మెజారిటీలు సాధించిన వారి గురించి చర్చ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. కొందరు అభ్యర్థులు లక్షల్లో మెజార్టీలు అందుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా మెజారిటీలతో రికార్డులను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ నేత శంకర్ లాల్వానీకి ఏకంగా పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక్కడ నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిరామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో లేకపోవడంతో, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు నోటాకు ఓటేశారు. నోటాకు రెండు లక్షల 18వేల 676 ఓట్లు పడటం రికార్డు. మెజారిటీ ఒక రికార్డు అయితే, నోటాకు ఇన్ని ఓట్లు రావడం మరో రికార్డు.**



న్యూఢిల్లీ,జూన్5: అసోంలోని ధుబ్రిలో రకీబుల్ హుస్సేన్‌కు కూడా ధమాకా మెజారిటీ వచ్చింది. ఆయనకు ఏకంగా పది లక్షల 12వేల 476 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈయన ఏకంగా ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్‌పై ఈ స్థాయిలో గెలుపొందడం హైలైట్. మధ్యప్రదేశ్ ప్రజలు మామాజీ అని పిలుచుకునే మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది. విదిశ నుంచి పోటీచేసిన మామాజీకి ఏకంగా ఎనిమిది లక్షల 21వేల 408 మెజారిటీ మిగతా 2లో..



## 14 అంటిరి కదా.. ఇప్పుడేమైంది..?

**రెఫరెండం అన్ని సిఎం రేవంత్ రాజీనామా చేయాలి**
**మోడీపై విశ్వాసంతోనే 8 సీట్లు గెలుపు: డికె అరుణ**

హైదరాబాద్,జూన్5: పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అన్న సిఎం రేవంత్ రెడ్డి తక్షణం రాజీనామా చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ మిగతా 12లో..

### నోట్లకట్టలతో దొరికిన దొంగ
# రేవంత్..

**నా గురించి మాట్లాడే ముందు జాగ్రత్త**
**మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ విమర్శలు**



హైదరాబాద్,జూన్5: పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని సమాజానికి తెలుసు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకణాలు కొడుతున్నారని, నేను ఎవరి దయాదాక్షణ్యాల మీద గెలవలేదన్నారు. మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు మిగతా 12లో..

# సంపాదకీయం

## సంకీర్ణ రాజకీయాలను మోడీ అలవర్చుకోవాలి !

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపికి ముఖ్యంగా మోడీ ద్వయానికి ఓ హెచ్చరిక లాంటివి. తమకు తిరుగులేదని వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు నేతలకు ఫలితాలు మింగుడు పడనివే. 400 సీట్ల లక్ష్యంతో ఎన్నికల సమరంలో దూకిన వీరు కనీస మద్దతును కూడా తెచ్చుకోలేక పోయారు. దీంతో అసలు సిసలు ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పుడు ఏర్పడబోతోంది. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ సంకీర్ణ ప్రభుత్వానికి కొత్త. గత రెండు పర్యాయాలు పూర్తి మెజార్టీతో పాలన చేపట్టిన మోడీ ద్వయం, ఎన్‌డిఎ మిత్రపక్షాలను పురుగుల్లా చూశారు. వారికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. పార్లమెంట్ లోపలా, బయటా వారికి విలువ ఇవ్వలేదు. కానీ ఇప్పుడలా కాదు. సంకీరణ ప్రభుత్వం ఏర్పాటులో అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే ఎందుకింత తక్కువగా సీట్లు సాధించారో కూడా చర్చించాలి. ప్రజలు క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులను ఈ ఇద్దరూ ఏనాడూ చర్చించలేదు. పార్టీ వేదికలపైనా ప్రస్తావించలేదు. తాము పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్నచందంగా ముందుకు సాగారు. నిర్ణయం ఏకపక్షంగా తీసుకోవడం, అమలు చేయడం చేశారు. జిఎస్టీని అద్భుతమైన బ్రహ్మపదార్థంగా చూపారు. దానివల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పక్కన పెట్టారు. ఇన్‌కమ్ టాక్స్ బాధలను పట్టించుకోలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. అలాగే ధరల పెరుగుదల, మందుల ధరల పెరుగుదలను పట్టించు కోవడం లేదు. ఈ దేశంలో ఏం జరిగినా మాకెందుకులే అన్న రీతిలో పాలన సాగింది. ఇప్పుడీ వ్యవహారాలు సాగకుండా ఎన్‌డిఎ నేతలు కట్టడి చేయాలి. అసలుసిసలు సమస్యలపై నిర్మాణాత్మక దృష్టి పెట్టాలి. ముందుగా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొల్పాలి. పార్టీ ఎంపిల అభిప్రాయాలను తీసుకోవాలి. పార్లమెంటులో విపక్షాల చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిర్ణయాలపై పార్లమెంటులో సమగ్రంగా చర్చించ డం అలవచర్చుకోవాలి. ఇకపోతే విపక్షం కూడా ఇప్పుడు బలంగా ఉంది. గతంలో లాగా ఇష్టం వచ్చినట్లు చేద్దామంటే కుదరదు. ఎన్‌డీఏ కూటమి మరోసారి విజయం సాధించినా..పెద్దగా తమకు బలం లేదని, తాము సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని నరేంద్ర మోదీ గుర్తుంచుకుని పాలన సాగించాలి. ఇకపోతే మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా మోడీ తొలి ప్రధాని నెహ్రూ రికార్డు సమం చేయను న్నారు. ఈ క్రమంలో ఆనాడు నెహ్రూ సాధించిన విజయాలను గుర్తించి అందులో కొన్నయినా సాధించ గలగాలి. నదుల అనుసంధానం, వ్యవసాయ పురోభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం వంటి విషయాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. మిత్రపక్షాల సాయంతోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది కనుక వారి మాటలకు విలువ ఇవ్వాలి. అలాగే బిజెపిలోని ఎంపిలకు, సిఎంలకు విలువ ఇవ్వాలి. ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగడం మోడీ అలవర్చుకోవాలి. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేయాలి. కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగు పర్చాలి. రాష్ట్రాలకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన నిధులు విడుదల కావాలి. అభివృద్ధికి సంబంధించిన పనులను వేగాంగా అమలు చేయడం అలవర్చుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించ లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న కారణంగా ఇంతకాలం సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతామంటే ఇప్పుడు కుదరదని మోడీ గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారిచ్చే విలువైన సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ సమస్యలపై ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. ఉమ్మడి నిర్ణయాలతోనే ఇది సాధ్యమవుతుంది. అందువల్ల మోడీ ద్వయం ఇక సంకీర్ణ పాలనకు మానసికంగా సిద్ధపడి ముందుకు సాగాలి. గతంలో లాగా ఏకపక్ష నిర్ణయాలు తగవని గుర్తించాలి. ప్రజల కోణంలో నిర్ణయాలు ఉండాల్సిందే. ఎన్‌డిఎ పక్షాలు కూడా పాలనపై పట్టు తప్పకుండా నిఘా పెట్టాలి.

## అవమానాలకు ఎదురునిలిచి దృఢంగా నిలబడ్డావు

### రాహుల్ గాంధీని పొగుడుతూ ప్రియాంక పోస్టు

న్యూఢిల్లీ,జూన్5: సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్ని అవమానాలు ఎదురైనా దృఢంగా నిలబడ్డావ్ అంటూ రాహుల్ గాంధీని పొగుడుతూ ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పట్టించుకోకుండా కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించావు అని రాహుల్‌ను కొనియాడారు. లోక్‌సభ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు అయ్యాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి కేవలం 292 సీట్లతోనే సరిపెట్టుకుంది. ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టిపోటీ ఇచ్చింది. ఊహించని విధంగా 234 సీట్లు కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీని పొడుగుతూ పోస్ట్ పెట్టారు. వారు నిన్ను ఎంతగానో అవమానించారు.. అవహేళన చేశారు..వారు ఏం చేసినా సరే నువ్వు ధృడంగా నిలబడ్డావ్, అవరోధాలు ఎదురైనా కూడా వెనక్కి దగ్గలేదు. నీపై అబద్ధాలు ప్రచారం చేసినా నీ పోరాటాన్ని ఆపలేదు. ప్రతి రోజు నీపై కోపం చూపించినా నీ దరికి చేరనీయలేదు. వాళ్లందరికీ ఇప్పుడు అర్థం అవుతుంది. నువ్వు మాలో అందరి కంటే ధైర్య వంతుడివి అని మాకు తెలుసు. నీ సోదరిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను అంటూ ప్రియాంక ఎమోషన్ ట్వీట్ చేశారు. కాగా ప్రస్తుతం ఈ ట్వీట్ ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉంటే ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ తీవ్రంగా శ్రమించింది. ముఖ్యంగా రాహుల్, ప్రియాంక గాంధీ స్టార్ క్యాంపెయిన్ నిర్వహించి బీజేపీ ఆశలకు గండి కొట్టారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ప్రియాంక గాంధీ కూడా తన ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. భావోద్వేగ ప్రసంగాలతో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.రాహుల్, ప్రియాంక ప్రచారానికి తోడు ఖర్గే వ్యూహాలు కూడా ఫలించాయి. దీంతో కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో భారీగా పుంజుకుంది. కాంగ్రెస్ కంచు కోటగా భావించే అమేథీ, రాయ్ బరేలీలో సైతం భారీ మెజారిటీని సాధించింది. బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీని ఓడించి రాహుల్ గాంధీ రివేంజ్ తీర్చుకున్నారు.



## ఖర్గే, సోనియా దిశానిర్దేశంతో

# మంచి ఫలితాలు

అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులును రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నీటికీ పీసీసీ చీఫ్ గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషాజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపిలు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన్ను కాంగ్రెస్ ఎంపీలు కలిశారు. ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి సీఎంను కలిసి సన్మానించారు. వారితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వారిని రేవంత్ అభినందించారు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరిలో తన సమీప ప్రత్యర్థి బూర నర్సయ్య గౌడ్‌పై 2,22,170 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అటు, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య వరంగల్ నుంచి 2,20,339 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అటు, చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసారు. తన గెలుపునకు సహకారం అందించినందుకు ఈ సందర్భంగా మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రిని సత్కరించారు. ఇరువురు నేతలు ఎన్నికల ప్రచారం, ఓటింగ్, ఎక్కెడెక్కడ ఎంత మెజార్టీ వచ్చిందోననే అంశాలపై చర్చించుకున్నారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించగా.. బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. 2, 3 చోట్ల తప్ప అన్ని స్థానాల్లోనూ మూడో స్థానంలో ఉంది. అటు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు 65 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు అదనం. మంగళవారం ఫలితాల చివరి వరకూ బీజేపీ, కాంగ్రెస్ మధ్య టఫ్ ÷ట్ సాగింది.

## మా అసోసియేషన్ నుండి

# నటి హేమ సస్పెండ్

మా అసోసియేషన్ అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు



తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసును

# సుమోటోగా స్వీకరణ

దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ



చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

## లోక్‌సభ విజేతల

# రికార్డుల మోత



వచ్చింది. ఇందుకు బీజేపీ హవా కూడా కారణమైంది.

గుజరాత్ నవసారి నుంచి పోటీచేసిన అఖీ పాటిల్ ఏకంగా ఏడు లక్షల 73వేల 551 ఓట్ల మెజారిటీ సాధించారు.ఇక కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా, బంపర్ విక్టరీ కొట్టారు. గాంధీనగర్ నుంచి బరిలోకి దిగిన అమిత్ షాకు ఏకంగా ఏడులక్షల 44వేల 716 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఎన్నికల ప్రచారంలో దేశమంతటా ప్రచారం చేసినా, తన నియోజకవర్గానికి పెద్దగా సమయం కేటాయించలేదు. అయినా గాంధీనగర్ ప్రజలు ఆయన్ను రికార్డుస్థాయిలో ఆశీర్వదించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అల్లుడు, టిఎంసి నాయకుడు అభిషేక్ బెనర్జీ భారీ విక్టరీ కొట్టారు. డైమండ్ హార్బర్ నుంచి ఆయన పోటీచేసిన అభిషేక్ బెనర్జీకి ఏడు లక్షల 10వేల 930 ఓట్ల మెజారిటీ వచ్చింది.

ఇక తెలుగురాష్ట్రాల్లో బంపర్ మెజారిటీలో కొత్త రికార్డు నమోదైంది. సీనియర్ నాయకుడు జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డికి నల్గొండలో ఏకంగా ఐదు లక్షల 59వేల 905 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్‌కు కంచుకోటవంటి నల్గొండలో ఆయనకు తిరుగులేని మెజారిటీ వచ్చింది. ఇప్పటిదాకా తెలుగు రాష్ట్రాల్లో జగన్‌కు 2011 కడప లోక్‌సభ ఉపఎన్నికలో 5.43 లక్షల మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీని రఘువీర్ రెడ్డి అధిగమించారు.

# ఉత్తరకాశీలో ఘోర విషాదం..

### హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందం

### ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం

### నలుగురు మృతి, చిక్కుకున్న మరో 18 మంది యాత్రికులు

న్యూఢిల్లీ,జూన్5: ఉత్తరకాశీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందంలో నలుగురు మృతి చెందారు. ఉత్తరాఖండ్‌లోని ఎగువ హిమాలయ పర్వతాల్లో సహస్త్రతల్ వద్దకు 22మందితో కూడిన బృందం ట్రెక్కింగ్‌కు వెళ్లింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. ఇంకా 18 మంది హిమాలయాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో 5మందిని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ బృందాలు కాపాడాయి.

మిగతా వారిని కూడా రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టింది. ట్రెక్కింగ్ బృందం గత నెల 29న 22మందితో కలిసి హిమాలయన్ వ్యై ట్రెక్కింగ్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు. అయితే హిమాలయాల్లో సుమారు 4,400 మీటర్ల ఎత్తులో సహస్త్రతల్ సరస్సు ఉంది. ఇక్కడకు వెళ్లిన బృందం.. తిరుగు ప్రయాణంలో దారి తప్పారు. ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు విపత్తు శాఖ తెలిపింది. అయితే ఇందులో 18 మంది కర్ణాటకకు చెందిన ట్రెక్కర్లు ఉండగా.. ఒక్కరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఉన్నారు. వీరందరినీ ముగ్గురు అక్కడే ఉన్న స్థానిక గైడ్లు తీసుకెళ్లినట్లు సమాచారం. వీరంతా ఎంతసేపటికి బేస్ క్యాంపునకు చేరుకోకపోవడంతో ట్రెక్కింగ్ ఏజెన్సీ అప్రమత్తమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందడంతో హెలికాప్టర్ సహాయంతో ఎస్డీఆర్ఎఫ్ గాలిస్తున్నట్లు ఉత్తరకాశీ కలెక్టర్ తెలిపారు. ఇదే కాకుండా సహాయక చర్యల కోసం ఇండియన్ నేవీకి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దారి తప్పిన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

అలాగే జాడ తప్పిన ట్రెక్కింగ్ బృందం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఏరియల్ రిస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు వివరించారు. హెలిప్యాడ్, మట్లీ, హర్సిల్ వంటి సహాయక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతానికి రక్షణ సిబ్బందితోపాటు వైద్య బృందం పంపించినట్లు తెలిపారు. అంతకుముందు ఉత్తరకాశీ, భట్వాడీ ఆస్పత్రులను అప్రమత్తం చేయడంతోపాటు తక్షణ వైద్యం కోసం అంబులెన్స్‌తో పాటు హెలికాప్టర్‌లను పంపినట్లు వివరించారు.

## ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

కామారెడ్డి,జూన్5: జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మీ కామారెడ్డి జిల్లా పెద్దకొడప్గల్ మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని అన్ని దుకాణాల్లో రికార్డులు పరిశీలించగా సక్రమంగా నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి, ఏఏవోలు ఎరువుల, విత్తనాల దుకాణాలను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో ధరలను, కాలపరిమితి, చూసుకొని రశీదులను భద్రంగా దాచుకోవలని తెలియజేశారు.

# రాహుల్ ఏ సీటును వదులుకుంటారు?

### ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇదే చర్చ

### రాయబరేలిని చెల్లికోసం వదులుకుంటారని టాక్

న్యూఢిల్లీ,జూన్5: రెండుచోట్ల గెలిచిన రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారన్నది చర్చగా మారింది. వయనాడ్, రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్ ఈ రెంటిలో ఏదో ఒకస్థానం నుంచి రాజీనామా చేయాల్సిందే. ఈ క్రమంలో యాన రాయబరేలికి రాజీనామా చేసి, చెల్లి ప్రియాంకను ఇక్కడ గెలిపించాలని చూస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన కాంగ్రెస్.. అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ.. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి 3లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారా? లేక ఆపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా?అనే విషయంపై ఆసక్తి నెలకొంది. వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వుడ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వుడ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటంతోపాటు.. జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్.. కల్పెట్టాలో ఏప్రిల్ 3న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో.. ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ.. వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో



బరిలో దిగిన రాహుల్.. భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యూహంతోనే ఆమెను సార్వత్రిక ఎన్నికల్లో వేరే చోట నుంచి బరిలో దింపలేదనే వాదనా ఉంది. ఇదే విషయాన్ని ఎన్నికలకు ముందు పరోక్షంగా ప్రస్తావించిన ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్.. ప్రియాంక దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ మోదీ అసత్యాలను ఎండగడుతున్నందునే ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉంచలేదని అన్నారు. ఎక్కడైనా ఉప ఎన్నిక ద్వారా ఆమె పార్లమెంటుకు వెళ్లవచ్చని జోస్యం చెప్పడం చూస్తుంటే, అది రాయ్‌బరేలీ కావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## బహిరంగ ప్రకటన

న్యాయపరమైన అభిప్రాయము కొరకు శ్రీమతి మన్న చంద్రకళ, భర్త శ్రీ సత్తయ్య, మహబూబ్‌నగర్ జిల్లా, కల్వకుర్తి ఆమన్గల్ మండలం మరియు గ్రామం, ప్లాట్ నెం. 9, విస్తీర్ణం 149 చదరపు గజములు, సర్వే నెం. 1473లో, పై ఋణం పొందుటకు, అబిడ్స్‌కు చెందిన ఫైలు నెంబర్ 300730344 కలిగిన దానిని ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నాకు అప్పగించినదని, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియ జేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్ అనగా 1) 09-10-1991 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు డాక్యుమెంట్ నెం. 2809/1991, కల్వకుర్తిలో రిజిస్టర్ మరియు దానికి చెందిన అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినల్స్ కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్‌ను అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంటుతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించినను వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

మేరెడ్డి నర్సింహ్మారెడ్డి,
ప్యానల్ అడ్వకేట్
ఇంటి నం.11-13-194/1/4, ప్లాట్ నం. 5,
రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ,
కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500 035.
ఫోన్ నం. 63014 26732

## కార్మికులందరూ రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి

రామకృష్ణాపూర్, జూన్ 05, ప్రజా జ్యోతి:
కార్మికులందరూ పనిచేసే ప్రదేశంలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని సిహెచ్పి ఇన్చార్జ్ ఎస్ఈ చంద్రమౌళి అన్నారు.బుధవారం ఆర్కేపీ సిహెచ్పి నందు రక్షణ అవగాహన సదస్సు నిర్వహించడం



జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్మికుడు సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ను అనుసరించాలని, ప్రతి ఒక్కరూ పిపిఈ కిట్లు ధరించి నిబద్ధతతో కూడిన పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ, ఫోర్ మెన్ శ్రీనివాస్, ఎటిఐ చంద్రు సిహెచ్పీ కార్మికులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు

మందమర్రి , జూన్ 05 ప్రజాజ్యోతి : ఓ మహిళ గర్భ సంచి ఆపరేషన్ కు అత్యవసరంగా రక్తం అవసరమని ఎదురు చూస్తున్న సమయంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు చీమల సుందర్ ముందుకొచ్చి రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. మహిళకు రక్తం అవసరమని కొంతమంది స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ కి సమాచారం అందించిన వెంటనే స్పందించిన సుందర్ ను అభినందించారు. వారి వెంట మిత్ర బృందం ప్రేమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్కెపి ఏరియా హాస్పిటల్ కు టీజీ పీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డు

డాక్టర్ ఉషకు అభినందనలు తెలిపిన ఏరియా జీఎం

రామకృష్ణాపూర్, జూన్ 05, ప్రజా జ్యోతి:
ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ వారిచే నిర్వహించడం



జరిగింది.ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగంగా సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ కు టీజీ పీసీబీ గ్రీన్ ఛాంపియన్ అవార్డు -2023 ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వాణి ప్రసాద్ (ఐఏఎస్) ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏఫెస్ట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ వారు డాక్టర్ ఉష (ఏసిఎంఓ) రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ వారికి అభినందనలు తెలియజేశారు.

## నీళ్లు రావడంలేదని రోడ్డుపై గ్రామస్తుల నిరసన..

గ్రామాన్ని పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని ఆగ్రహం

నార్నూర్(ప్రజాజ్యోతి):
మండలంలోని మలంగి గ్రామంలో నీరు రావడం లేదని గ్రామస్తులు బుధవారం ఖాళీ బిందెలతో రోడ్డు పై నిరసనకు దిగారు.గ్రామంలో





130 ఇండ్లకు మూడు బోర్లు ఉన్న ఎండాకాలం దృశ్య భూగర్భ జలాలు అడుగంటిపోయి నీరు రావడంలేదని,భగీరథ నీరు సరఫరా కావడం లేదన్నారు. నీటి ఎద్దడి పై దృష్టి పెట్టాల్సిన అదికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంవత్సరానికి ఇంటి పన్ను డబ్బులు కట్టిన తమకు రశీదు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.వర్షాకాలం వ్యాపిస్తున్న పారిశుధ్య పనులను చేపట్టడం లేదని అన్నారు.గ్రామంలో పారిశుధ్యం లోపిస్తుందని తెలిపారు.ఇప్పటి కైన పై అదికారులు వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఇందులో దివ్యశ్రీహి ఫౌనడేషన్ చైర్మన్ ప్రవీణ్ నాయక్,గణేష్,సంగీత,యశోద బాయి,రూపాబాయి,కౌసల్య,సునీత తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న మండల విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి: ఐక్య విద్యార్థి సంఘాలు

మంచిర్యాల జిల్లా ( ప్రజాజ్యోతి న్యూస్ ) జూన్ 5
మంచిర్యాల పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫ్ల కార్డ్స్ దహనం చేశారు. అలాగే ఎలాంటి పర్మిషన్ లేకుండా స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో స్కాలర్షిప్ టెస్టులు నిర్వహిస్తున్నటు వంటి కరపత్రాలను కూడ దహనం చేశారు...ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల స్మార్ట్ కిడ్స్ పాఠశాల ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ స్కాలర్షిప్ టెస్టులతో అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారికి తెలియజేసినప్పటికీ పట్టించుకోకుండా స్మార్ట్ కిడ్స్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. అలాగే స్మార్ట్ కిడ్స్ పాఠశాల ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా నడిపిస్తూ జీవో ఎం ఎస్ నెంబర్ వన్ ప్రకారం కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ ఆ పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మండల విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు . మండల విద్యాశాఖ అధికారి తీరుపై ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు...ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి మండల విద్యాశాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని, అదేవిధంగా స్మార్ట్ కిడ్స్ పాఠశాలపై చర్యలు తీసుకొని పాఠశాలను సీజ్ చేసి గుర్తింపు రద్దుచేసి , తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తున్న



యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు...జుమ్మిడి గోపాల్, చేరాల వంశీ, బచ్చలి ప్రవీణ్ కుమార్, షేక్ సల్మాన్ పాష, రేగుంట క్రాంతి కుమార్, పురేళ్ల నితీష్...తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలి

మందమర్రి , జూన్ 05 ప్రజాజ్యోతి : ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్ అన్నారు. బుధవారం




మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటామని, ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి, సంరక్షించవలసిన తక్షణ అవసరాలను గుర్తు చేస్తుందన్నారు. సింగరేణి సంస్థ సీ%డ%ఎండి ఎన్. బలరామ్ విడుదల చేసినటువంటి పర్యావరణ సందేశ కరపత్రాన్ని ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్ చే చదివించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తద్వారా పర్యావరణ సమతుల్యతకు దోహదం చేసిన వారం అవుతాం అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రతి కార్యక్రమంలో టిష్యూ వాడకం అధికంగా పెరిగిందని, టిష్యూ పేపర్ తయారీకి చెట్లను నరికి వాటి కలపతో తయారు చేస్తున్న కారణంగా, ప్రతి ఒక్కరం పరోక్షంగా పర్యావరణ సమతుల్యతను భంగం చేయడానికి కారకులం అవుతున్నాం, కావున టిష్యూ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని వారు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిఎం కార్యాలయ సిబ్బందికి, చుట్టుపక్కల కాలనీవాసులకు పర్యావరణహితమైన సుమారు 200 జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను జీఎం కార్యాలయ సిబ్బందిచే చేయించారు. ఈ సంవత్సరం థీమ్ 'నేల పునరుద్ధరణ, ఎడారీకరణ %డ% కరువు తట్టుకునే శక్తి' దీనిని ఈ సంవత్సరం సౌదీ అరేబియా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్, పర్సనల్ మేనేజర్ ఎస్ ఎస్ శ్యాంసుందర్, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడి లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల కృషివల్లే అదిలాబాద్ పార్లమెంట్ రెండవసారి గెలుపొందాం

- పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య

నిర్మల్ జూన్ 5 ( ప్రజా జ్యోతి )
నరేంద్ర మోడీ పాలనకు మూడోసారి కూడా సమర్థిస్తూ ముఖ్యంగా స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు మూడోసారి పార్టీ గెలవడం మూడవసారి ప్రధానమంత్రి అవ్వడం నెహ్రూ తర్వాత 1970 నుండి ఇప్పటివరకు మోడీ కి మాత్రమే సాధ్యమయ్యింది ముఖ్యంగా దేశ పరిపాలనను అవినీతి రహిత పరిపాలనను దేశ రక్షణ యొక్క పటిష్ట ప్రజల ఆరోగ్య దృష్ట్యా జాగ్రత్తతో కరోనా సమయ ము లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సమర్ధ పరిపాలన మోడీ వల్ల జరిగింది ముఖ్యంగా ప్రక్క దేశాల నుండి అక్రమన వరసలో నియంత్రించడంలో శాంతియుతంగా దేశాల యొక్క ఆధిపత్యంతో గౌరవం పొందిన మన ప్రధాని నరేంద్ర మోడీ ని తిరిగి మూడవసారి ప్రధానిగా దేశ ప్రజలు ఎన్నుకోవడం అందరికీ గర్వకారణం ముఖ్యంగా మన రాష్ట్రంలో కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులను నరేంద్ర మద్దతుగా గెలిపించి ఇవ్వడం మన రాష్ట్ర ప్రజల యొక్క అదృష్టం మన ఆదిలాబాద్ పార్లమెంటు దశాబ్దాల నుండి కార్యకర్తల కృషితో ప్రజల ఆదర అభిమానాల మేరకు స్థానిక సంస్థల యొక్క ప్రజాప్రతినిధులు అంచలు అంచలుగా పెంచకపోవడం గత 2019లో పార్లమెంటు స్థానాన్ని గెలిచి మరియు 2023లో 4 శాసనసభ్యులుగా గెలిపించుకోవడం ఇప్పుడు 2024లో మళ్లీ పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకోవడం కార్యకర్తల యొక్క సుదీర్ఘ ప్రణాళిక బద్ధ ము గా కృషివల్నే ఈ విజయం సాధ్యం అయ్యిందని ఇంతకీ పరిమితం కాకుండా త్వరలో రాబోయే స్థానిక సంస్థలు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలను కూడా మరియు మున్సిపాల్లను కూడా గెలుచుకునే విధంగా స్థానిక శాసనసభ్యులు నలుగురు మరియు పార్లమెంట్ సభ్యులు వారి సహాయకారంతో ముందుకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం పథకాలను గ్రామ గ్రామాన వివరిస్తూ ప్రభుత్వ పథకాల ఫలాలను అట్టడుగు స్థాయి వరకు తీసుకువెళ్లి పార్లమెంట్ లోని అత్యధిక స్థానిక సంస్థలు స్థానాలను గెలవడానికి ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది. ఈ గెలుపు నాకు కృషి చేసిన బూతు స్థాయి కార్యకర్తలకు శక్తి



కేంద్ర మరియు మండల అధ్యక్షులకు మండల నాయకులకు అసెంబ్లీ కన్వీనర్లకు మరియు జిల్లా నాయకులకు మరియు రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ పత్రిక సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యగారు భూమయ్య,సామ రాజేశ్వర్ రెడ్డి బిజెపి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోరిపెల్లి శ్రావణ్ రెడ్డి, బిజెపి నిర్మల్ జిల్లా కార్యదర్శి, గాదె విలాస్ నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్, సాదం అరవింద్ నిర్మల్ పట్టణ అధ్యక్షులు, సుధాకర్ సీనియర్ నాయకులు, అయ్యన్న గారి రాజేందర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, తోట సత్యనారాయణ బీసీ మోర్చ జిల్లా ఉ పాధ్యక్షులు, పంతికే ప్రకాష్ సీనియర్ నాయకులు, అల్లం భాస్కర్ పట్టణ ప్రధాన కార్యదర్శి, శ్రీ రామోజీ నరేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి , మహేష్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలి

మొక్కను నాటి పూజచేసిన మాజీమంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి)
పార్టీలకు అతీతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగిం చాలని, పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ పాటుపడాల ని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పా ర్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామ న్న పిలుపునిచ్చారు.అశోకుడు చెట్లు నాటించడాన్ని స్ఫూర్తి గా తీసుకుని నేడు మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ సారాధ్యం లోనే మళ్లీ అంతటి కీర్తిని సా ధించా మన్నారు. మొక్కల సం రక్షణ లో ప్రతి ఒక్కరూ భాగ స్వాము లు కావాలని, బాధ్యతగా వ్యవ హరిస్తూ ప్రతి ఒక్కరు ఐదు మొక్కలు నాటేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. బు ధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా బి ఆ ర్ ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి జోగు రామన్న పార్టీ శ్రేణులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మొక్కల కు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ మొక్క ల పెంపకం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవా లని పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాల్సి న బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. మొక్కల సంరక్ష ణ తోనే వర్షాలు సమృద్ధిగా కు రు స్తాయన్నారు. హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి పల్లె ప్రకృ తి వనాలు ఏర్పాటు చేసి మొ క్కల ఎదుగుదలకు విశేషంగా కృషి చేశారన్నారు. కరోనా వం టి విపత్కర పరిస్థితుల్లో ఆక్సి జన్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవడం జరిగిందని పే ర్కొన్నారు. మానవుడి మనుగ డ రైతు సంక్షేమం ప్రతిదీ మొ క్క లపై ఆధారపడి ఉ ం టుంద ని ప్రతి ఒక్కరూ మొక్కలు నా టేందుకు ముందుకు రావాలని



సూచించారు. ఈ కా ర్యక్రమం లో బిజ్జగిరి నారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ కొ మ్రా రాజు, సేవ్వా జగదీష్, డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, అర్చన రామ్ కు మార్, గడ్డం లక్ష్మణ్, నవాతే శ్రీ నివాస్, మోరియా సురేందర్, గెడ్డం రాజు, రాజేష్, రఘు, త దితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ సమయ పాలనకు మారుపేరు సిఆర్పిఎఫ్ బలగా లు

**అదనపు ఎస్పి బి సురేందర్ రావు**
**సిఆర్పిఎఫ్ సిబ్బందికి వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారు లు**
**సిబ్బంది విధులు అభినందనీ యం**
**సిఆర్పిఎఫ్ సిబ్బందిని శాలువా పూలమాలతో సత్కరించిన అ ధికారులు**
**జిల్లా ఎస్పీ తరఫున ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేత**
**వై టి సి కేంద్రం లో జరిగిన వీ డ్కోలు కార్యక్రమం**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక వై టి సి కేంద్రం లో సి ఆ ర్పిఎఫ్ సిబ్బందికి ఏర్పాటు చేసి న వీడ్కోలు కార్యక్రమంలో ఆది లాబాద్ అదనపు ఎస్పి ఆపరే షన్ బి సురేంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ విధులను క్రమ శిక్షణతో, ఎటువంటి లోపాలు జరగకుండా, 24 గంటలు అప్ర మత్తతతో విధులను నిర్వర్తించి న సిఆర్పిఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ ఆదే శాల మేరకు, ఘనంగా పూల





మాల శాలువాలతో సత్కరించి సిబ్బందికి బహుమతులు ప్రధా నం చేసి సాధారణంగా సాగ నంపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్పిఎఫ్ సిబ్బంది స్ట్రాంగ్ రూ మ్ విధులను ఎండనక, వానన క నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పుడు అప్రమ త్తంగా ఉంటూ విధులను నిర్వ ర్తించడం జరిగిందని, పట్టణం లోనూ,జిల్లా లో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో మే మున్నామంటూ భరోసా కల్పి స్తూ ఉన్నతమైన విధులను ని ర్వర్తించడం జరిగిందని తెలిపా రు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రతి ఒక్కరికి పూలమాలు, శా లు వాలతో సత్కరించి, మిఠా యిలు తినిపించి బహుమతి ప్రధానం చేసి వాహనం వరకు సాగనంపారు. జిల్లా పోలీసుల తరఫున ఎల్లవేళలా ఎటువంటి అవసరం వచ్చిన సహాయాలు అందిస్తామని తెలియజేశారు. వీరు చేసిన సేవలను ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ కొనియాడారు. సిఆర్పి ఎఫ్ సిబ్బంది తమ సర్వీసు మొత్తంలో ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు అందించిన సేవల ను మరిచిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీని వాస్, సీఐలు కే సత్యనారాయ ణ, ఏ అశోక్, కె ఫణింధర్, మా వల ఎస్ఐ విష్ణువర్ధన్, సిఆర్పి ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల దరఖాస్తు గడవు పొడిగించాలి

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్.

నిర్మల్ జూన్ 5 ( ప్రజా జ్యోతి)
నిర్మల్ జిల్లాలో ఈనెల 7వ తారీకుతో ముగిస్తున్నటువంటి బెస్ట్ అవైలబుల్ పాఠశాలల దరఖాస్తు గడువును పొడిగించాలని నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ని మరియు డీఎస్డబ్ల్యూఓ రాజేశ్వర్ గౌడ్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలో ఈనెల ఏడో తారీఖు తో ముగిస్తున్న బెస్ట్ అవైలబుల్



గడువును 15 రోజుల వరకు పొడిగించాలని జిల్లాలో ఇప్పటివరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందువలన చాలావరకు నిరుపేద తల్లిదండ్రులు వారి పిల్లల ఆదాయ కుల నివాస ధ్రువీకరణ పత్రాలు ఆధార్ మరియు బర్త్ సర్టిఫికెట్లు పొందలేకపోయారని దీనిని గమనించి ఇంకో 15 రోజులపాటు గడువు పొడిగించాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. వెంకటస్వామి , జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, ఉపాధ్యక్షులు దామ భూమేష్, కోశాధికారి కోలగని రాజు, పట్టణ అధ్యక్షులు కత్తి నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు తోడ్పడదాం

- బోథ్ జూనియర్ సివిల్ జడ్జి హుస్సేన్

బోథ్, జూన్ 5( ప్రజా జ్యోతి):
ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి కోర్టు ఆవరణ లో బోథ్ సివిల్ జడ్జి అయినా బి. హుస్సేన్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చెట్లను నాటడం వల్ల పర్యావరణం సమతుల్యంగా ఉ ంటుందని. దీనివల్ల ప్రకృతికి ఎంతో మేలు చేసిన వారుఅవు తారాని కాలుష్య నివారణ కూడా జరుగుతుందని వాతావరణంలో మార్పులు జరిగి భూతాపం కొంతవరకైనా తగ్గుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్ రావు దేశ్ పాండే , వైస్ ప్రెసిడెంట్ ఏ మోహన్ రావు కార్యదర్శి అంగదు కేంద్రే , న్యాయవాదులైన ఆడెపు హరీష్ కుమ్మరి విజయ్ వీరితో పాటుగా కోర్టు సూపరిండెంట్ చంద్రశేఖర్ రెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## కళాశాలల సమస్యలను పరి ష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం

ఇంటర్మీడియట్ విద్యాధికారి కి వినతి పత్రం అందజేసిన ఏఐ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి)
జిల్లాలో ఉన్న ప్రభుత్వ కళాశా లలో విద్యార్థులు ఎదుర్కొంటు న్న సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నా యకులు డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఉన్న సమ స్యలు పరిష్కరించాలని, ప్రయి వేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, అ నుమతి లేని కళాశాలల జాబి తా విడుదల చేయాలనీ కో రు తూ అదిలాబాద్ జిల్లా ఇంటర్మీ డియట్ అధికారికి



డిఐఈఓ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఐఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్ మాట్లా డుతూ అదిలాబాద్ జిల్లాలో ఉ న్న ప్రభుత్వ జూనియర్ కళాశా ల సమస్యలు పరిష్కరించాల ని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టు లు భర్తీ చేసే విధంగా చర్యలు చేపట్టి, ప్రైవేట్, కార్పోరేట్ కళా శాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, ప్రభు త్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేసి, ఇం టర్ నిబంధనలు పాటించని క ళాశాలల పై చర్యలు తీసు కో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు లు మెస్రం ప్రవీణ్, గేడం మాణి క్, నరేందర్ తదితరులు పాల్గొ న్నారు.

## గోడం నగేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

బజార్హత్నూర్, (ప్రజా జ్యోతి) జూన్ 5: ఆదిలాబాద్ జిల్లా, అదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించిన,బిజెపి పార్టీ అభ్యర్థి గోడం నగేష్ కు పుష్పగుచ్ఛం ఇచ్చుచు శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు, నా గెలుపుకు సహకరించిన గ్రామస్తులకు,కార్యకర్తలకు, నాయకులకు,నాతోటి ఉన్న మిత్రులకు, నా యొక్క ధన్యవాదాలు తెలుపుతున్న గోడ%శీ%నాగేష్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న, నాయకులు, కార్యకర్తలు,పో రెడ్డి శ్రీనివాస్, గజానంద్, గాజుల రాకేష్,కాల్వ శ్రీనివాస్,నానం రమణ, తదితరులు పాల్గొన్నారు



## కండక్టర్లపై డిపో మేనేజర్ చర్యలు తీసుకోవాలి

అలంపూర్ డివిజన్ ( ప్రజాజ్యోతి) జూన్ 05: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ డిపో సంబంధించినటువంటి బస్సులు గద్వాల్ నుండి కర్నూలు కి, కర్నూలు నుండి గద్వాల్ కి,అల్లంపూర్ కి, ఇలా అనేక గ్రామాలకు బస్సులు నడుపుతూ ఉంటారు అయితే బస్సులో ఉన్నటువంటి కండక్టర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా



టికెట్లు మహిళలకు చిన్న పిల్లలకు ఉచిత బస్సు టికెట్ ప్రయాణం కల్పించిన ప్రభుత్వం ఆధార్ కార్డులు ఉంటే చాలు అని తెలియచేసిన ప్రభుత్వం ఆధార్ కార్డు ఉన్నా కూడా,బస్సులో టికెట్ కొడుతున్న వైనం ఎందుకు అని ప్రయాణికులు ప్రశ్నిస్తే అందులో ఫోటో అప్డేట్ లేదు,సరిగా కనిపిస్తలేదు,ఆ అడ్రస్సు మాకు తెలియదు అని ఏదో ఒక సాకు చెప్పి బస్సు టికెట్ కొడుతున్నారు ఆ టికెట్లు కూడా ఒక్కొక్కసారి పైసలు ఇచ్చినప్పటికీ జీరో టికెట్ కొడుతున్నారు దీన్ని అనుగుణంగా కండక్టర్లు డబ్బులు చాలా దండుకుంటున్నారని దీనిపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించవలసిందిగా ప్రయాణికులు గద్వాల్ డిపో మేనేజర్ కి తెలుపుతున్నారు. ఇంతకుముందు కూడా ఎన్నోసార్లు ఇలాంటివి జరిగినప్పటికీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఏమాత్రం స్పందించడం లేదు ఈసారి కూడా అలా జరుగుతే. ఆర్టీసీ యండి సర్జనర్ కి ఫిర్యాదు చేస్తామని మహిళా ప్రయాణికులు మాట్లాడడం జరిగింది.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### –జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 05(ప్రజా జ్యోతి): జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు.గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి లోని సమావేశ మందిరంలో ఎగ్జాం చీఫ్



సూపరింటెండెంట్, పరీక్ష పరిశీలకుల కు ఇచ్చిన ఒక రోజు శిక్షణ కార్యక్ర మాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేం దుకు నిబంధనల్లో సూచించిన ప్రతి పదాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు.ఏ ఒక్క చిన్న తప్పు జరగడానికి వీలు లేకుండా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈసారి బయోమెట్రిక్ హాజరు తీసుకుంటున్నందున ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ సజావుగా నిర్వహించాలని సూచించారు.సి.సి కెమెరాలు సరైన చోట పెట్టించడం,అవసరమైన మేరకు సిబ్బందిని నియమించుకోవడం,బెంచీలు,తా గు నీరు,మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఉ ండే విధంగా చూసుకోవాలని తెలిపారు.రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ చీఫ్ సుపరిండెన్ట్ లకు ప్రొజెక్టర్ ద్వారా పరీక్షల నిర్వహణ, నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, చీఫ్ సూపరింటెండెంట్ లు, అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ రంగారెడ్డి దశదినకర్మలో నివాళులు అర్పించిన నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపి రావుల

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 05(ప్రజా జ్యోతి): హైదారాబాద్ లోని ఓ హెూటల్ జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ నీటిపారుదల



ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, ప్రభుత్వ సలహాదారు రంగారెడ్డి దశదినకర్మలో మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజి ఎంపీ.రావుల.చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం రంగారెడ్డి చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో రంగారెడ్డి కృషి మరువలేనిదని, పాలమూరు రైతుల భవిష్యత్తు కోసం లక్షలాది ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ది అయితే, వారికి సలహాలు సూచనలు ఇస్తూ నిర్ణీతకాలములో ప్రాజెక్టులు అందించిన ఘనత రంగారెడ్డి గారిదన్నారు.శాశ్వత తాగు,సాగు నీరు అందించి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చి వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమ%శీ%లో మాజీ ఎమ్మెల్యేలు,అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోండి : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుశ

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 05 : కక్షిదారులు ఏళ్ల తరబడి తమ కేసులతో కోర్టులు చుట్టు తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



చైర్మన్ కె.కుశ తెలిపారు.బుధవారం గద్వాలలోని న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈనెల 8న జిల్లాలోని గద్వాల,అలంపూర్ న్యాయస్థానాల్లో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.భార్య భర్తల, భూతగాదాలు,గృహహింస,డ్రంక్ అండ్ డ్రైవ్,చెక్ బౌన్స్,ఇన్సూరెన్స్, తదితర రాజీ పడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. జిల్లాలో ఇలాంటి 1504 కేసులను గుర్తించి హైకోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.2000 పైగా కేసులు వచ్చినా పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గత అదాలత్ లో జిల్లాలో 3060 కేసులు పరిష్కరించినట్లు వివరించారు.కక్షిదారులు సమయం,కోర్టు ఫీజులు ఆదా చేసుకోవడానికి లోక్ అదాలత్ దోహదపడుతుందన్నారు. మర్యాదకరంగా,సామరస్య పూర్వకంగా కేసులను రాజీ చేసుకునేందుకు అవకాశం ఉన్నందున కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన విద్య,వసతి సౌకర్యం

### ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి, ప్రిన్సిపాల్ హృదయ రాజు

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 05: అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు ప్రభుత్వ



హాస్టల్ వసతి సౌకర్యం ఉందని జోగులాంబ గద్వాల ఇంటర్మీడియట్ జిల్లా విద్యా అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.హృదయ రాజు తెలిపారు. బాలికలకు, బాలురకు వేరు వేరుగా హాస్టల్స్ వున్నాయి. ఈ అవకాశంను తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపి, అధిక ఫీజుల చెల్లించి, ఆర్థిక భారం తెచ్చుకోవద్దని ఆయన సూచించారు.ప్రభుత్వ కళాశాల లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నమని తెలిపారు. ఎన్నో సంవత్సరాల అనుభవం వున్న సీనియర్ అధ్యాపకులు ప్రభుత్వ కాలేజీ లలో విద్యా బోధన చేస్తున్నారని తెలిపారు.ఇంటర్ బోర్డు అకాడమిక్ క్యాలెండర్ ప్లాన్ ప్రకారం బోధన నిర్వహిస్తూ, యూనిట్ పరీక్షలు, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.

సకాలంలో ప్రయోగ పరీక్షలు విద్యార్థుల కు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి స్థాయి లో ప్రయోగ పరికరాలు, కెమికల్స్ అందుబాటులో ఉ ంటాయని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ



కళాశాలల పని దినాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.ఎంపిసి , బైపిసి విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇస్తామని తెలిపారు.

ఆర్ట్స్ విద్యార్థుల కు భవిష్యత్ లో స్థిరపడే కోర్సు లకు సంబందించిన సూచనలు, గైడ్ లైన్స్ చేయబడును అని తెలిపారు.తల్లిదండ్రులు పై అంశాలను గమనించి తమ పిల్లలను కాలేజీ లలో చేర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కోరారు.విద్యతో పాటు విద్యార్థులకు కల్చరల్ ఆక్టివిటీస్, సామాజిక అంశాలపై వివిధ కార్యక్రమాలు, మహనీయులు జయంతి, వర్ధంతి లపై ప్రోగ్రాం లు నిర్వహించి దేశభక్తి ని పెంపొదించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరాలని అధ్యాపకుల ఇంటి ఇంటి ప్రచారం

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 05: ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ల బృందము కళాశాలలో ప్రవేశాలు పెంచుటలో భాగంగా మండలంలోని బైరాంపల్లి గ్రామం, అలంపూర్ మున్సిపాలిటీలో వివిధ కాలనీ లలో పదో



తరగతిలో ఉతీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థుల ఇంటి ఇంటి కి తిరిగి అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని విద్యార్థినీ విద్యార్థులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎలాంటి ఫీజులు ఉండవని, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కాలర్షిప్ ఉంటుందని లెక్చరర్లు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పూర్తి స్థాయిలో ల్యాబ్ లు ఉన్నాయని వివరించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2024లో మా కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మెరుగైన మార్కులు సాధించారని గుర్తు చేశారు.గత సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత సీట్లు, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో సీట్లు పొందడం జరిగినదని తల్లిదండ్రులకు వివరించారు.



కళాశాల మౌలిక వసతులు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్ నందు ప్రవేశము చేయాలని కోరడం జరిగినది.కార్యక్రమంలో లెక్చరర్స్ ఎన్. రాముడు, రామచంద్రయ్య, డి. రాజు,రఘువీర్ కుమార్, సృజన, సుధారాణి, వెంకట రాణి, ఎం. రాముడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి : జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 05 :



పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలను నాటాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాలలోని కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో అటవీ శాతం చాలా తక్కువగా ఉందని,ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మొక్కలను నాటి, సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మన భవిష్యత్త రాలకు మేలు చేస్తుందన్నారు.ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని, చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని కూడా నివారించాలని,పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావి తరాలకు మేలు చేసినట్లు అవుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్,ఇంజనీర్లు నితీష్ రెడ్డి,ప్రహర్షి,కృష్ణ,మెప్మా సిబ్బంది,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ప్రాంత ప్రజలకు ఉచిత వైద్యమే లక్ష్యం

- ఏరియా ఆసుపత్రిలో మేఘ సర్జికల్ క్యాంప్ ఏర్పాటు
- 1230 మంది సర్జికల్ క్యాంపులో దరఖాస్తు చేసుకున్నారు
- రోజుకు 40 నుంచి 60 మందికి శాస్త్రవేత్తలు నిర్వహిస్తాం
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 5: నల్లమల్ల ప్రాంతంలోని పేద ప్రజలకు మేఘ సర్జికల్ క్యాంపు ద్వారా వైద్యం అందించడమే ఏకైక లక్ష్యంగా ఈ క్యాంపు ముఖ్య ఉద్దేశమని నాగర్ కర్నూల్



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేఘ సర్జికల్ క్యాంపు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించి, పాల్గొని వివిధ రోగాలకు సంబంధించిన రోగులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శాస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ క్యాంప్లో హెర్నియా, అపెండసెక్టమిన్ డిస్ట్రాకామిన్ వివిధ రకాల మేజర్ ఆపరేషన్ లతోపాటు ల్యాబ్ స్టెబిలైజేషన్ లో 600 మందికి దరఖాస్తు చేసుకున్నారని. ఈరోజు 40 నుంచి 60 మందికి రాత్రి వరకు శాస్త్ర చికిత్స నిర్వహిస్తామని ఆయన వివరించారు . ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ సూచన మేరకు అచ్చంపేట ప్రాంతంలో ఈ మెగా క్యాంప్ ఉ చిత శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట 100 పడకల ఏరియా ఆస్పత్రిని ఆరోగ్యశాఖ మంత్రి సహాయ సహకారాలతో ఈ ఆసుపత్రిని మాడల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆస్పత్రిలో ఐసీయూ తో పాటు బ్లడ్ బ్యాంక్ సిటీ స్కాన్ తో పాటు ఆస్పత్రిలో అన్ని పరికరాలను అందుబాటులో తీసుకొని వచ్చి నల్లమల్ల ప్రాంతంలో జీవించే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడమే తమ



అభిమతం అన్నారు. ఈ ప్రాంతంల ఉచిత విద్య ఉచిత వైద్యంతో పాటు పారిశ్రామిక రంగం ఇరిగేషన్ ఇన్స్టిట్యూషన్ కు ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వివిధ మండలాల్లో ఉచిత వైద్య క్యాంపు లతో పాటు మేఘ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సర్జికల్ క్యాంపులో ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ ప్రభు, డి సి హెచ్ ఎస్ రమేష్ చంద్ర, డాక్టర్ అనిత డాక్టర్ ఉదయ్ పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భాజపా కార్యకర్తకు ఆర్థిక సాయం అందచేసిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 05 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో మంగళవారం భాజపా నాయకులు కొత్త నరసింహులు మరణించిన సందర్భంగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బుధవారం వారి ఇంటిని సందర్శించి



వారి ఆత్మకు శాంతి చేకూరాలాని ప్రార్థించి వారి కుటుంబసభ్యులకు ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్నారు.భాజపా కార్యకర్తలకు తను ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు.ఇలాంటి సమయంలోనే వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి , రాజప్ప,అశోక్ కుమార్,మహేశ్ గౌడ్,పత్తి అంజనేయులు, ఎన్.రాఘవేంద్ర,సే ఽ.వెంకటప్ప, వి.శివ కుమార్,రమేష్,అజిత్ సింహ రెడ్డి , విజయ్ కుమార్,యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన విద్యుత్తు స్తంభం

అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 05: జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం లింగన్నవాయి గ్రామంలో విద్యుత్ స్తంభం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు విరిగి పడుతుందోనని స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఈదన్న తెలిపారు. మండలంలోనే పెద్ద గ్రామం అయిన సమస్యలు పరిష్కరించడంలో మాత్రం చాలా వెనుకబడి ఉందని ఆయన వాపోయారు. ఊరి నడిబొడ్డున అనునిత్యం అధికారులు





ప్రజాప్రతినిధులు నడయాడే స్థలం, ప్రధాన కూడలి అయినా శ్రీకృష్ణదేవరా యల సర్కిల్కు కేవలం 30 మీటర్ల దూరంలో కరెంటు పోలు కూలడానికి సిద్ధంగా ఉన్నది. ఈ సమస్యను పరిష్కరించమని గత సంవత్సర కాలం లో సంబంధిత విద్యుత్ శాఖ అధికా రులకు తెలపడం జరిగిందన్నారు. సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. గత సంవత్సరం సంబంధిత లైన్మెన్ తో మాట్లాడినప్పుడు ఆ స్తంభం మార్చి కొత్తది వేస్తామని స్తంభం కూడా వచ్చిందని చెప్పడం జరిగింది. ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. కరెంటు స్తంభం ఉండే చోట గ్రామంలో ప్రధాన రహదారి కావడం, వర్షం పడిందంటే ఆ దారి గుండా మినిమం రెండు నుంచి మూడు ఫీట్ల నీళ్లు పారుతూ ఉంటుందని, ఆ సందర్భంలో స్తంభం విరిగిపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంటు స్తంభాన్ని మార్చి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు ఏడవ వార్డు మాజీ సభ్యులు తెలుగు నరసింహ డిమాండ్ చేశారు.

## మారుతున్న చట్టాలు సెక్షన్లపై పోలీసులకు శిక్షణ శిబిరం

- 60 మంది పోలీసులతో సెకండ్ బ్యాచ్ ప్రారంభం
- జిల్లా అడిషనల్ ఎస్పీ సి,హెచ్ రామేశ్వర్

నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 5: నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, భారత దేశంలో మారుతున్న చట్టాలు సెక్షన్ లపై బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా పోలీసులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు



నుండి 60 మంది తోటి పోలీసులకు సెకండ్ బ్యాచ్ ప్రారంభోత్సవంలో భాగంగా భారతదేశంలో ఉన్న చట్టాలను పేరు మార్చే దిశలో భాగంగా చట్టాలలో ఉన్న కొన్ని సెక్షన్లను తొలగించడం మరియు కొన్ని సెక్షన్లను మారుతున్న కాలానికి అనుగుణంగా చేర్చడం జరిగిందని ఆయన తెలిపారు. 60 మంది పోలీసులకు మొదటి బ్యాచ్ లో శిక్షణ పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సమాజంలో పోలీస్ శాఖ లో పనిచేస్తున్న వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తూచా తప్పకుండా, ఈ శిక్షణ శిబిరంలో మేలుకోవాలి నేర్చుకొని సమాజంలో ఉపయోగపడే విధంగా విధి నిర్వహణలో అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రజల పక్షాన నిస్వార్థంగా సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ శిక్షణా శిబిరంలో పోలీస్ శాఖ లో పనిచేస్తున్న సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**ఇప్పటివరకు 1100 మందికిపైగా చూపు ప్రసాదించిన ఘనత సొంతం**
**లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా అధ్యక్షుడు బోడ్కె అంబాదాస్ రావు**

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 05 (ప్రజా జ్యోతి): లయన్స్ క్లబ్ సేవా భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో నేటితో 12 ఉచిత ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతం కాబడింది, సర్వేంద్రియానం నయనం ప్రధాన%శీ% చూపు లేని వారికి ,కంటి పొరలు ఉన్నవారికి కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి లయన్స్ క్లబ్ మక్తల్ భీమ ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేయించి ఈ సంవత్సరము ఇప్పటివరకు సుమారు 1100 మందికి మఖ్తల్ నియోజకవర్గం స్థాయిలో చూపుని ప్రసాదించిన ఘనత లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా దక్కింది, నేటి శిబిరంలో డాక్టర్ ప్రమోద్ గారు 110 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా 60 మందికి కంటి పొరలు సమస్యలు ఉన్నట్లుగా గుర్తించి వారిని కంటి ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లయన్ యం.వాదిరాజ్,డిస్టిక్ చైర్పర్సన్ చంద్రకాంత్ గౌడ్,డిస్టిక్ చైర్ పర్సన్ వి.నరేందర్,డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డి.వీ చారి,జాయింట్ సెక్రటరీ లయన్ పృథ్వీరాజ్,లయన్ ఏ.సత్యనారాయణ,లయన్ సాయి రమణ,లయన్ జి.శరణప్ప పాల్గొన్నారు.



# మొక్కల పెంపకంపై అవగాహన



* పచ్చని చెట్లు- ప్రగతికి మెట్లు
* కాపాడుదాం కాపాడుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం
* ఇంటింట చెట్టు- ఊరంతా వనం
* వద్దు వద్దు వద్దు- చెట్లు నరకవద్దు
* అనే నినాదాలతో మారుమ్రోగిన గ్రామాలు

**పర్వతగిరి, జూన్ 05 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో ,ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం, మన దయనందిన జీవితంలో జరిగే కార్యక్రమాలలో ప్లాస్టిక్ వస్తువులను బదులుగా జుట్ బ్యాగల,స్టీల్ వస్తువులను, క్లాత్ బ్యాగ్లను వాడడం, చెట్లను పెంచడం,నీటి సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యలయ అవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపీ ఓ, సూపరింటెండెంట్, ఏ పి ఒ,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బంది కరుణాకర్, ఎఫ్ ఏ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. రంజా తండా, పర్వతగిరి లో డబ్ల్యు డబ్ల్యూ - బిసిఐ మరియు హెచ్ ఎం ప్రాజెక్టులో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పి యు మేనేజర్ హిమ వర్షిని మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం మానవ పర్యావరణం పై ఐక్యరాజ్య సమితి సమావేశం జూన్ 5, 1972న స్వీడన్ స్టాక్ హోమ్లో సమావేశం అయింది. ఈ సంఘటనలు పురస్కరించుకొని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మొదటిసారిగా జూన్ 5, 1973న జరుపుకున్నారు. అప్పటినుండి ఈ ప్రత్యేక దినాన్ని ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకుంటారు. పర్యావరణ సమస్యలపై రైతులకు అవగాహన పెంచడానికి మరియు ప్రపంచ పర్యావరణ చర్యను ప్రోత్సహించడం జరుగుతుంది. అందువల్ల ఈ రోజున రంజ తండా మరియు పర్వతగిరి గ్రామాలలో బీసీఐ మహిళా రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మొక్కలు ,అటవి సంపద ,జీవవైవిద్యం, గురించి వివరిస్తూ చెట్లు లేని దేశాలు వడగాలుల - ఎడారి ఇలాంటివి. పర్యావరణ సమతుల్యత లోపిస్తే భూకంపాలు, మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. అందుకు మనమందరము మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి అని చెప్పారు. రైతులకు మరింత అవగాహన కొరకు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు వెంకన్న, స్కైలాZబ్ బాబు, శ్రీనివాసు, సుజాత, వేణు, రాజు, యాకయ్య , బద్రు మౌనిక, వెంకటలక్ష్మి, కోమల, మమత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



**శాయంపేట జూన్ 5 ప్రజా జ్యోతి:** మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో బుధవారం గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించినట్లు పరకాల రూరల్ ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. 700 లీటర్ల నిలువ ఉంచిన పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇద్దరి పై కేసు నమోదు చేసి ముద్దాయిల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ చారి, ప్రశాంత్, వరుణ్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారం ఎవరికి శాశ్వతం కాదు

* బిఆర్ఎస్పార్టీ జిల్లా యూత్ నాయకుడు బేరుగు రాకేష్



**శాయంపేట జూన్ 5 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉవ్వెత్తనలేస్తుందని అధికారం ఎవరికి శాశ్వతం కాదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ నాయకుడు బేరుగు రాకేష్ అన్నారు.బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని గెలిచిన ఓడిన ప్రజలలోనే ఉంటామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు పోరాటాలు కొత్త కావని దశాబ్ద కాలంగా పోరాడిన చరిత్ర గల పార్టీ అని కొనియాడారు. పార్టీలోకి వలసవా దులు వస్తూపోతూ ఉంటారని. ఒక్కరితోటే స్వరాష్ట్ర ఉద్యమం ప్రారం భమైందని గుర్తు చేశారు. రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి పక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తామని, ప్రజా సమ స్యలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నా రు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం చేపట్టాక మరొక మాట కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కొత్తూరు పాఠశాల హెచ్ఎం నోముల రంగయ్య.




**రాయపర్తి మండలం జూన్ 5 ప్రజా జ్యోతి:** పొల్యూషన్ అండ్ కంట్రోల్ బోర్డు అనేక విభాగాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డుల ఎంపిక కోసం ఆయా విభాగాలలో పనిచేస్తున్న సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగింది. ఈ దరఖాస్తులు నుండి ఒక్కొక్క విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేశారు. దీనిలో స్కూల్స్ విభాగం నుండి కొత్తూరు జడ్పీహెచ్ఎస్ ప్రథమ స్థానంలో నిలిచింది దీనికిగాను. ఏ వాణి ప్రసాద్ ఐఏఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఈ ఎఫ్ ఎస్ టి చేతుల మీదుగా ప్రథమ బహుమతిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల రంగయ్య మరియు నేషనల్ గ్రీన్ కోర్ ఇన్చార్జి ఉపాధ్యాయురాలు కొంక అనురాధ బహుమతి మరియు సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది.

## రాష్ట్రస్థాయి పోటీలకు 14 మంది ఎంపిక



**ఏటూరునాగారం,జూన్ 5(ప్రజా జ్యోతి).** ములుగు athletics అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 03 తేదీన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానం జాకారంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఏటూర్ నాగారం కు చెందిన 14 మంది క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు,ఎంపికైన వారి వివరాలు.పి .సంజన,ఎం. వైష్ణవి దేవి, ఎం .విగ్నేశ్వరి,జె. మనీష్,ఎండి. అప్రోచ్ ,బి.సహస్ర,జె. రేణుక ,ఎన్ .రిషి ,సిహెచ్ .గౌతమీ ,బి .శ్రీ హర్షిత్ ఏ .హరిప్రియ ,ఎం .మన్విత,పి .రాజేష్ , జే రాధిక ,ఈ క్రీడాకారులు ఈనెల 6 7 తేదీలలో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా రజనీకాంత్

**జనగామ జూన్ 05 (ప్రజా జ్యోతి):** రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన తోట రజినీకాంత్ ను మున్నూరు కాపు మండల అధ్యక్షులుగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర మున్నారుకాపు సంఘం కన్వీనర్ చింతపండు మహేందర్ ఉత్తర్వులు జాతిచేశారు. ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఎల్లవేళలా అందుబాటులో ఉండి మున్నూరు కాపు సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడుతానని అదేవిధంగా త్వరలోనే గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేసి మండల కమిటీని ఏర్పరచి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు..

# పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది




ఎక్సైజ్ సీఐ తాతాజీ

**శాయంపేట జూన్ 5 ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరకాల ఎక్సైజ్ సిఐ తాతజీ అన్నారు. బుధవారం రోజున వన సంరక్షణ సమితి- కాట్రపల్లి మరియు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి డెన్స్ ఫారెస్ట్ లో 200 మొక్కలు నాటారు.అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా వహించాలని దీనిగ్గాను పర్యావరణ పరిరక్షణకు ముఖ్యపాత్ర కేవలం రైతాంగమే వహించాలని అధిక దిగుబడుల సాదించడం కోసం విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడడం వల్ల వాతావరణ కల్యుషితమై సరైనటువంటి సమయంలో వర్షాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతు న్నటువంటి కర్షకులు, ప్రజలు పర్యావరణాన్ని పరీక్షించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ప్రజ్వల్ రైతు సంఘం పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐక్యరాజ్య సమితి పర్యవరణ పరిరక్షణకు 1973 నుండి ప్రపంచ వ్యాప్తంగా చాలా కార్యక్రమాలు నేల నీరు పర్యావరణం బాగు చేయటం జరుగుతుంది అని రైతులందరూ వ్యవసాయ సాగులో వివిధ ఎరువులు, పురుగుమందులు నేలకు అందించడం వల్ల నేల సారం తగ్గి నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడును సాధించలేక పంటల్లో పురుగుమందులు పిచికారిలా అనంతరం ఆ ఖాళీ డబ్బాలను నీటిలో కడగడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి ఈ ప్రభావం అంతటి కూడా పర్యావరణం మీద పడి ఆదిక ఉష్ణోగ్రత ఏర్పడి దీనికి ఉదాహరణగా వీస్తున్నటువంటి వడగాలులే దీని గల కారణమని ఉష్ణోగ్రత ఈ సంవత్సరం 45 డిగ్రీలు పెరిగాయని 55 డిగ్రీలు పెరిగిన అర్చర్యపడవలసిన అవసరం లేదు అని వివరించారు, పర్యావరణం పరి రక్షించే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యవరణం పరిరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను ఇంటి చుట్టు పరిసరాలలో నాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన సంరక్షణ సమితి ఫారెస్ట్ అధికారులు రతన్ లాల్, గారు ప్రవీణ్ గారు ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సిబ్బంది,సునీల్, తిరుపతి, గౌస్, రవిచందర్ ,భానుమతి తదితరులు పాల్గొన్నరు.

## 11 కెవిలైన్ తెగి పశువులు మృత్యువాత

* తమని ఆదుకోవాలని రైతుల ఆవేదన



**భూపాలపల్లి బ్యూరో జూన్ 5 (ప్రజా జ్యోతి):** అంబటిపల్లి గ్రామం నుండి వెళ్తున్న కరెంట్ లైన్ పెద్దంపేట గ్రామ సమీపంలో లోని లైన్ విద్యుత్ పోల్ నుండి 11 కె వి గాలికి ఊడి పడటంతో పెద్దంపేట గ్రామానికీ చెందిన రైతుల పశువులు కరెంటు తీగ తలిగి అక్కడిక్కడే మృత్య వాతపడ్డాయి. మృతి చెందిన పశువులు గావిడి సమ్మయ్యా కు చెందిన ఒక్క అవు మరియు తడండ్ల లక్ష్మయ్యా వి రెండు పశువులు తడండ్ల ఎర్రయ్యా పెద్దంపేట గ్రామానికీ చెందిన వారి ఆవు.గౌరవేని కిష్టయ్యా ఒక్క ఎద్దు ఇలా ఐదు పశువులు చని పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న వ్యవసాయం లో ఇలాంటి నష్టం జరగడం గోరమని ప్రభుత్వా అధికారులు తమని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**భూపాలపల్లి బ్యూరో జూన్ 5 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండలంలోని అమృత్సర్ ఓవర్ చెరువు వద్ద ప్లాస్టిక్ మరియు చెత్త తీసివేసి పర్యావరణం పరిరక్షణపై కూలీలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేసి కొన్ని మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రసాద్ ఏపీఓ రమేష్, జై శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్యా, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక మరియు మెట్లు కూలీలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

* బాలరాజు రేంజ్ ఆఫీసర్,నార్త్ రేంజ్, ఏటూరు నాగారం



**ఏటూరు నాగారం,జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం డివిజన్ ఆఫీస కాంప్లెక్స్ నుండి ఏటూరునాగారం బస్టాండ్ వరకు ఏటూరునాగారం సౌత్ మరియు ఏటూరునాగారం నార్త్ రేంజ్ సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సౌత్ రేంజర్ అబ్దుల్ రెహ్మాన్ మరియు ఏటూరునాగారం నార్త్ రేంజర్ బాలరాజు తో పాటు రెండు రేంజ్ లకు సంబందించిన డి వై ఆర్ ఓ లు,ఎఫ్ ఎస్ ఓ లు,ఎఫ్ బి ఓ లు ,బేస్ క్యాంపు మరియు ఇతర అటవిశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యూట్యూబ్ లో సందడి చేస్తున్న జనగామ కలం గళం




**జనగామ జూన్ 05 (ప్రజాజ్యోతి):** సిసిసి జనగామ (కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ) అధ్వర్యంలో ఇటీవల యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేసిన జనగామ కలం గళం కవులు కళాకారుల సందడే సందడి అనే ప్రత్యేక కార్యక్రమం వీక్షకులల్లో సందడి చేస్తుంది. జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక సహకారంతో సుమారు 20 మంది కవులు కళాకారులతో రూపొందించిన ఈ కార్యక్రమం పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమ నర్సింహచారి వ్యాఖ్యతలుగా వ్యవహరించి కొనసాగించగా జి.కృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ప్రారంభంలో మంచి సందేశాన్ని అందించారు.జనగామ కేంద్రంగా ప్రారంబించిన సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వీక్షించి షేర్, లైక్, సబ్స్క్రైబ్ ,కామెంట్ చేయాలని నిర్వాహకులు బుధవారం జనగామలో విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో డిఒపి నేనావత్ దశరథ్ నాయక్ లక్ష్మి ప్రసన్న డిజిటల్ స్టూడియో, జనగామ, కవులు, కళాకారులు లగిశెట్టి ప్రభాకర్, టి.రామచంద్రం, మల్యాల జనార్దన్ చారి, గొలుసుల ఎల్లయ్య,అంబాల శివనాద్ గౌడ్, కోడం కుమారస్వామి, బుదారపు లావణ్య, జనగామ గానకోకిల వసంత, రేణుకుంట్ల మురళి, చిలుమోజు సాయికిరణ్, బహుజన నిరోషా, కె.జగదీశ్వరి, డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్, రాగల్లడప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తికోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- సోలార్ ప్యానల్స్ తో వ్యవసాయ రైతులకు ఉపాధి
- టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమావేశం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** గుత్తి కోయ ప్రాంతాలలోని పిల్లలకు ఆరోగ్య సేవలు అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.గుత్తి కోయ ప్రాంతాలలో రక్తహీనత, పౌష్ఠికాహార లోపంతో బాధ పడే చిన్నారులకు పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఆరోగ్య పరీక్షలు,సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలని టాటా ట్రస్ట్ సభ్యులలో జిల్లా కలెక్టర్ ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులు పంట పొలాలలో సోలార్ ప్యానల్స్ వినియోగించడం ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుందని, ఆసక్తి కలిగిన రైతులకు సోలార్ ప్యానల్స్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో,వాటి ద్వారా వచ్చే ఆదాయ మార్గాలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనిన, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర,మైనారిటీ సంక్షేమ అధికారి,టాటా ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ రీజనల్ మేనేజర్ భగీరథ గోప్, ఏరియా మేనేజర్ వెంకట్రావు మంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



**హనుమకొండ, జూలై5(ప్రజా జ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పార్టీ కార్యాలయంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణానికి మొక్కలు ఎంతో అవసరమని ఇంటికొక మొక్క నాటి ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.కాలుష్య బారి నుండి కాపాడుకోవడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం పేరుతో కొన్ని కోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుతల సారంగపాణి, కేశవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చాగంటి రమేష్, రవీందర్, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం పంపిణీ

తుర్కపల్లి మండలం, జూన్ 05(ప్రజా జ్యోతి)
తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో స్కూల్ యూనిఫామ్ జతలను డిఆర్డిఓ ఎంఏ కృష్ణన్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కనుక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నతికి తోడ్పడే విధంగా విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని అన్నారు.



విద్యార్థుల నుండి ఇంగ్లీష్ భాష పై ప్రావీణ్యతను పరీక్షించుటకు వారిని ఇంగ్లీష్ భాషలో అడిగి వారి సమాధానాలను తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామాల్లోని బడి ఈడు పిల్లలందరినీ కొత్తగా ఎన్రోల్మెంట్ చేయాలని స్కూల్ హెచ్ఎం కు సూచించారు. ఇన్ టైంలో విద్యార్థులకు స్కూలు యూనిఫాంల జతలను కుట్టి అందించినందుకు మహిళ సంఘాల ప్రతినిధులను, ఏఏపిసి చైర్మన్ ను అభినందించారు. మండలంలోని అన్ని స్కూళ్ళకి సంబంధించిన యూనిఫాం జతల వివరాలను మండల ఏటీఎం యాదగిరిని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏపీఎం యాదగిరి, ఏఏపి చైర్మన్ ఉపేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈగ శ్రీనివాసులు ,సి సి గడిపే బాల నరసయ్య, పంచాయతీ కార్యదర్శి సాయి, వివో ఏలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**డి సి యల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాజు**

పాలక వీడు, జూన్ 5(ప్రజా జ్యోతి ):
సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో జూన్ 5,2024. బుధవారం రోజున " ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని" పురస్కరించుకొని సంస్థ యాజమాన్యం వారు, పెద్దయెత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్(వర్క్స్) యన్.శ్రీనివాస్ రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్ లు మాట్లాడుతూ ..." జన్మ భూమి తల్లి లాంటిది అని, పర్యావరణ పరి రక్షణ ద్వారా సకల జీవాల ప్రాణాధార



వనరులను కాపాడాలని., మన రోజువారీ పనులు లాగే మొక్కలు నాటడం, పెంచటం కూడా తప్పనిసరిగా పాటించాలని, వాతావరణం లోని మార్పులను కేవలం చెట్లు నాటటం ద్వారా మాత్రమే నియంత్రించగలమని, పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. డెక్కన్ సిమెంట్స్ సంస్థ, నీటి వృధాని పూర్తిస్థాయిలో అరికట్టటమే కాక వృధా జలాలను ఫలవంతంగా వినియోగించుకునే దిశగా పాటుపడుతున్నదని , కొత్త సాంకేతికతతో నిర్మిస్తున్న యంత్రాలతో ఎంతో కాలుష్యాన్ని అరికట్టబడుతున్నదని తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో మైన్స్ జి. యం.కళ్యాణ చక్రవర్తి , ప్రాసెస్ జి. యం.శ్రీ మస్తాన్ , మెకానికల్ హెడ్ శ్రీ పి.యస్.రావ్, వివిధ శాఖల అధిపతులు, స్టాఫ్ , కార్మికులు అందరు కలిసి పర్యావరణ దినోత్సవ సందర్భంగా, పర్యావరణ రక్షణ దీక్షా ప్రమాణము చేసి, మూకుమ్మడిగా మొక్కలను నాటారు.

# పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల సంబరాలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 05, (ప్రజాజ్యోతి) :
ఆంధ్రప్రదేశ్లో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలవడం పట్ల సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభిమానులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ మరిన్ని పదవులు అలంకరించాలని కోరారు. గంటా నవీన్, పందుల శ్రీను ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బద్రి, లాలు, చంటి ,శివ ,నవీన్, నరేష్, వంశీ, లింగస్వామి, బన్నీ, రాజు, నాగరాజు, లచ్చి, నితిన్, జస్వంత్, కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లను కలిసిన కాంగ్రెస్ నేతలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 05, (ప్రజాజ్యోతి) :
భువనగిరి పార్లమెంట్ నుంచి నూతనగా ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాదులో వారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు కరెంటోతూ బిక్షపతి నాయక్, కాత్రోత్ సాగర్, తదితర గిరిజన నాయకులు కలిశారు. ఇరువురు నేతలకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# కుందూరు జానారెడ్డిని మించిన తనయులుగా రఘువీర్ జయవీర్

-తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం..
-రికార్డ్ నమోదు చేసిన కుందూరు రఘువీర్ రెడ్డి
-తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ వైపే నల్లగొండ జిల్లా ప్రజలు..
-బిజేపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రెండో స్థానానికి పరిమితం
-నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి 'కారు' షెడ్డు కే

నిడమనూరు,జూన్ 05(ప్రజాజ్యోతి):
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పోటీ చేయగా మంగళవారం ఎంపి ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2,24,431 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి 2,18,417 ఓట్ల వచ్చాయి. 5,59, 906 ఓట్లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇది ఇలా ఉంటే 2023 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి మెజార్టీ 55,849మెజార్టీ సాధించాడు. తండ్రి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏనాడూ ఇంత మెజార్టీ రాలేదని పలువురు పేర్కొంటున్నారు.
అయితే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కుందూరు జానారెడ్డి రెండోవ కుమారుడు జయవీర్ రెడ్డి 55,849మెజార్టీ , కుందూరు జానారెడ్డి పెద్ద కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2,24,431 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి 2,18,417 ఓట్ల వచ్చాయి. 5,59, 906 ఓట్లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని మించిన తనయులుగా రఘువీర్ రెడ్డి,జయవీర్ రెడ్డి లు నిలిచిపోవడంతో పాటు చరిత్రలో కూడా తండ్రి, తనయులు కూడా నిలిచిపోతారని పలువురు పేర్కొంటున్నారు.
నల్లగొండ లోక్సభ నియోజకవర్గంలో గతంలో ఉన్న రికార్డులన్నీ బ్రేక్ చేస్తూ ఫలితం వెలువడింది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు లక్షల పై చిలుకు మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించారు. గతంలో



ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంటు రికార్డులన్నింటినీ బ్రేక్ చేశారు. ఇదిలావుంటే.. నల్లగొండ లోక్సభ నియోజకవర్గానికి ఇప్పటివరకు 17 సార్లు ఎంపీ ఎన్నికలు జరిగితే.. ఇప్పటివరకు ఇది హాయ్యేస్ట్ రికార్డు కావడం గమనార్హం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, భువనగిరి లోక్సభ నియోజకవర్గాలు ఉన్నాయి.ఇందులో నల్లగొండ నుంచి కాంగ్రెస్ తరపున మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి బరిలోకి దిగారు. బీజేపీ నుంచి శానంపూడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేశారు. అయితే మొదటి నుంచి నల్లగొండ లోక్సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీ సాధించారు. అయితే ప్రచార పర్వంలోనూ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి ప్రజల నుంచి విశేష మద్దతు లభించింది. ఈ క్రమంలో ఎన్నికల ఫలితాల్లో ఊహించని విధంగా మెజార్టీ లభించింది.
-దరిదాపుల్లో లేని ప్రతి పక్షాలు..
నల్గొండ లోక్ సభ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు దరిదాపుల్లో కూడా లేవు. కాంగ్రెస్ పార్టీ జోరుకు బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు కొట్టుకుపోయాయి. బీఆర్ఎస్ పార్టీ కనీస ప్రభావం చూపలేకపోయింది. రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2,24,431 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి 2,18,417 ఓట్ల వచ్చాయి. 5,59, 906 ఓట్లు భారీ మెజార్టీతో విజయం సాధించారు. అయితే నల్లగొండలో బీఆర్ఎస్ ఏకంగా మూడో స్థానానికి పరిమితం అయ్యింది. అయితే, 2019 లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి 5,26,028 ఓట్లు సాధించగా, బీఆర్ఎస్ అభ్యర్థి వేమిరెడ్డి నర్సింహారెడ్డి 5,00,346 ఓట్లు సాధించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం 25,682 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
-తొలి ఎన్నికల్లో రావి రికార్డు..
నల్గొండ పార్లమెంటు స్థానం ఏర్పడిన నాటి నుంచి ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నల్లగొండ లోక్సభ స్థానంలో 1952లో జరిగిన మొదటి లోక్సభ ఎన్నికల్లో అప్పటి పీడీఎఫ్ అభ్యర్థి, కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి దేశవ్యాప్తంగా అత్యధిక మెజార్టీ సాధించారు. ఆ ఎన్నికల్లో ఆయనకు 3,09,162 ఓట్లు రాగా, 2,22,280 ఓట్ల మెజార్టీ వచ్చింది. అప్పట్లో ఇది దేశవ్యాప్త రికార్డు మెజార్టీ. ఆ గౌరవంతోనే ఆయనతో నాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభం చేయించారు. ఆ ఎన్నికలలో నెహ్రూ కంటే అధిక ఓట్లు సాధించిన ఘనత కూడా రావి నారాయణరెడ్డిదే. అంతటి ప్రాధాన్యం కలిగిన లోక్సభ నియోజకవర్గ స్థానంలో మళ్లీ 72 ఏళ్ల తర్వాత ఆ స్థాయి రికార్డు మెజార్టీని కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి సాధించారు. 1994 ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంటు నుంచి గుత్తా సుఖేందర్ రెడ్డి 1,93,156 ఓట్ల మెజార్టీ సాధించారు.
-దేశంలోనే అతి పెద్ద రెండో రికార్డు..
2014లో మహారాష్ట్రలోని బీడ్ లోక్ సభ స్థానంలో జరిగిన ఉప ఎన్నికల్లో 6,96,321 ఓట్ల భారీ అధిక్యతతో విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీలను పరిశీలిస్తే 1991 లోక్సభ ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు 5,80,297 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ నుంచి మొదటిసారి తెలుగుబిడ్డ ప్రధానమంత్రి పదవిని అధిరోహించిన నేపథ్యంలో ఆయన గౌరవార్థం అప్పటి ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం అభ్యర్థిని పోటీలో నిలపలేదు. అయితే బీజేపీ నుంచి బంగారు లక్ష్మణ్ పోటీచేయగా, ఆయనకు కేవలం 45,944 ఓట్లు మాత్రమే వచ్చాయి.



జిల్లాకు చెందిన మోత్కుపల్లి నరసింహులు స్వతంత్ర అభ్యర్థిగా ఆ ఎన్నికల్లో పోటీచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 2014 ఎన్నికల్లో మెదక్ నుంచి గెలుపొందిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావుదే ఆల్టైమ్ రికార్డు. ఆయనకు ఆ ఎన్నికలో 3,97,029 ఓట్ల భారీ మెజార్టీ దక్కింది. స్వతంత్ర భారతదేశంలో తెలంగాణ నుంచి ఆల్టైమ్ రికార్డు మెజార్టీ కూడా అదే. అదే ఎన్నికల్లో వరంగల్ నుంచి గెలుపొందిన కడియం శ్రీహరి (బీఆర్ఎస్) 3,92,574 ఓట్ల మెజార్టీతో రెండో స్థానంలో నిలిచారు. 2019 ఎన్నికల్లో వరంగల్ నుంచి గెలుపొందిన పసునూరి దయాకర్ 3,50,298 ఓట్ల మెజార్టీ దక్కింది. అయితే ప్రస్తుతం నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5,59,906 ఓట్ల మెజార్టీ సాధించారు. ఈ మెజార్టీతో తెలంగాణలో ఇప్పటికే ఆల్ టైమ్ రికార్డుగా ఉన్న కేసీఆర్ ( 3,97,029), కడియం శ్రీహరి (బీఆర్ఎస్) 3,92,574 ఓట్లు, 2019 ఎన్నికల్లో వరంగల్ నుంచి గెలుపొందిన పసునూరి దయాకర్ 3,50,298 ఓట్ల మెజార్టీని బ్రేక్ చేసేశారు. అయితే దేశవ్యాప్తంగా ఆల్టైమ్ రికార్డు 2014 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిగా మహారాష్ట్రలోని బీడ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన డాక్టర్ ప్రీతమ్ గోపీనాథ్ముండేకు అత్యధికంగా 6,96,321 ఓట్ల మెజార్టీతో ఉంది. ప్రీతం తర్వాత దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన పార్లమెంటు సభ్యుడిగా కుందూరు రఘువీర్ రెడ్డి పార్లమెంటు చరిత్రలో రికార్డు కెక్కారు. క్రియాశీల ఎన్నికల్లోకి ప్రవేశించిన మొదటి ఎన్నికల్లోనే దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చే స్థాయిలో మెజార్టీ ఓట్లను సాధించడం ఆయన రాజకీయ ఎదుగుదలకు శుభ సూచకంగా పరిగణించవచ్చు.

# ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్**

తుంగతుర్తి జూన్ 5 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల మహా యజ్ఞంలో పాల్గొని చామల కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వంతో పాటు ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఎస్సీ సెల్ కమిటీ తరఫున మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు విలేకరుల సమావేశం మాట్లాడుతూ.... చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కొన్ని వారాలుగా రాత్రి పగలు కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే మందుల సామేలు కు ఇచ్చిన మెజార్టీ కంటే ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎక్కువ మెజార్టీ ఇచ్చి మరొక్కసారి ప్రతిపక్షాలకు చెంప చెల్లుమనే విధంగా ప్రజలు మరోసారి రుజువు చేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సారథ్యంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయేలా అద్భుతమైన పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు. రానున్న స్థానిక



ఎన్నికల్లో ఐక్యమత్యం తో కష్టపడి పనిచేసి అత్యధికంగా గ్రామపంచాయతీ సీట్లు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనుక్, మాచర్ల అనిల్, కలకోట్ల మల్లేష్, తడకమల్ల పరుశు రాం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

తుంగతుర్తి జూన్ 5 ప్రజా జ్యోతి
మండల పరిధిలోని సంగెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పానగంటి ఏసు ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామ నాయకులు



ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి తన సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక పంపించారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సహాయాన్ని బుధవారం గ్రామ శాఖ అధ్యక్షులు ఏశమల్ల వెంకటయ్య, మాజీ ఉపసర్పంచి లింగయ్య, కలకోట్ల మల్లేష్, జటంగి వెంకన్న, నాగయ్య, సైదులు, శివ, నాగరాజు, సుధీన్ రెడ్డి అందించారు.

# విద్యుత్ ఘాతంతో వెదురు బొంగుల షాప్ యజమానిమృతి

నార్కట్ పల్లి జూన్ 5( ప్రజా జ్యోతి)
విద్యుత్ ఘాతంతొవెదురు బొంగుల యజమాని మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నార్కట్పల్లి గ్రామానికి చెందిన జొర్రీగల శ్రీనివాస్ వయస్సు 45 సంవత్సరాలు మేదరి పని చేసుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నారు. రోజువారి పని



లాగానే బుధవారం వెదురు బొంగుల వద్దకు వెళ్లి వుడ్ కటింగ్ మిషన్ తో వెదురు పొంగులను కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ ద్వారా అతని రెండు కాళ్ళకు కరెంట్ షాక్ తగిలి పడిపోయారు. మృతుని కూతురు, భార్య చూసి 108 అంబులెన్స్ లో కామినేని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినారు. కూతురి కూతురు జొర్రీగల సాయి నవ్య ఫిర్యాదు చేయగా ఎస్సై అంతిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

చిలుకూరు జూన్ 5 (ప్రజా జ్యోతి):
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవర మల్లీశ్వరి మండల పరిధిలోని సీతారాంపురంలో మహిళ సమాఖ్య ఏర్పాటు చేసి 71 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు. మహిళల పట్ల చులకనభావన, అసమానతలను చూపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య మహిళా కార్యదర్శి సాతులూరి అలివేలు, మౌనిక, లక్ష్మి, నాగేంద్ర, సుజాత, పద్మ, మంగమ్మ, అరుణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి.

చివ్వెంల జూన్ 05(ప్రజాజ్యోతి):
రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిందిన సంఘటన ఐలాపురం స్టేజి వద్ద మంగళవారం రాత్రి పూట జరిగింది.బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహిళ వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాలు ఉండవచ్చని తెలియజేశారు.మహిళ ఐలాపురం స్టేజి వద్ద గత కొద్ది రోజులుగా భిక్షాటన చేస్తూ



తిరుగుతూ ఉండేదని స్థానికులు తెలిపారు.రాత్రి సమయంలో ఐలాపూరం స్టేజి వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో మహిళకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది.మహిళ ఎత్తు సుమారు 5 అడుగులు,చామన ఛాయ కాషాయరంగు చీరపై తెలుపు రంగు ఫుల్ డిసైన్ చీరె,పింక్ కలర్ లంగా,గ్రీన్ కలర్ జాకెట్,ధరించి ఉన్నది.మృతి చెందిన మహిళ మృతదేహాన్ని సూర్యపేట జనరల్ హాస్పిటల్ లో ఉందని,వివరాల కోసం 8712686031 చివ్వెంల ఎస్సై నెంబర్ ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

# అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి మండలం, జూన్ 05 (ప్రజా జ్యోతి )
నేడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో



నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదగాని కిరణ్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ పాల్గొన్నారు

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో
# ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేసిన కిరణ్

– మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆదర్శం

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాల లో మనోజ్ఞ (20) కి ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు కిరణ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో ఒకసారి రక్తదానం చేయడానికి చాలామంది ఆలోచిస్తారని, అలాంటిది 10 సంవత్సరాల నుండి సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ నేటి సమాజానికి, యువతకు ఆదర్శంగా నిలిచిన కిరణ్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న ల తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి కెబిఎస్ రక్తనిధి ప్రతినిధులు జీవన్ వెంకటేష్ సంతోష్ లు పాల్గొనడం జరిగింది.

## సురేష్ శెట్కార్ గెలిచినందుకు ప్రత్యేక పూజలు





**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూన్ 5** జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలిచినందుకు కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని దస్తగిర్ దర్గా వద్దకు వెళ్లి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతు కాటెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 313మెజార్టీ వచ్చిందని తెలిపారు. మండలంలో కాటేపల్లి నుండి అధిక మెజార్టీ ఇచ్చి ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. ఈ మెజార్టీ రావడానికి కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంపి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, మొగులాగౌడ్, రాములు దేశాయ్, హన్మాండ్లు, రాంచందర్, హాజీ, రసూల్ పటేల్, శంకర్, షఫీ పటేల్, క్రాంతి, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి అనాధ
### పిల్లల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు



**కోటగిరి, జూన్ 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని అమ్మ అనాధ ఆశ్రమం పిల్లల మధ్య రాంపూర్ గ్రామానికి చెందిన సురేష్ గౌడ్, సుశీల దంపతుల కుమార్తె మానస 22వ సంవత్సర పుట్టినరోజు వేడుకలను అమ్మ అనాధ ఆశ్రమం పిల్లల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అనాధ పిల్లల మధ్య మానస కేక్ కట్ చేసి సీట్లను పండ్లను పంపిణీ చేశారు ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, సరూప, రమేష్ గౌడ్, కృష్ణవేణి, సుశీల, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూన్ 5** జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన సురేష్ షెట్కార్ కలిసి బుధవారం రోజు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సురేష్ షెట్కార్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు..రెండు సార్లు వరుసగా బీఆర్ఎస్ పార్టీ నుండి జహీరాబాద్ ఎంపీగా పనిచేసి, ఈసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన బి.బి పాటిల్ యొక్క సొంత నియోజకవర్గమైన జుక్కల్ లో మరియు సొంత ఊరిలో కూడా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంతో.. కాంగ్రెస్ పార్టీ పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు యొక్క చిత్తశుద్ధి మరియు సురేష్ షెట్కార్ గెలుపు కోసం తాను చేసిన కృషిని గురించి తెలుసుకొని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ పెద్దలు అభినందించారు..గత రెండు సార్లు (2014, 2019) జుక్కల్ లో మరియు బి.బి పాటిల్ సొంత ఊరిలో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ రాగా.. ఇప్పుడు ఈ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంతో.. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వల్లే ఇది సాధ్యం అయ్యిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## శ్రీ చౌడేశ్వరి మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు



**రుద్రూర్, జూన్ 5 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి మాతా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ మాసంలో నెల రోజుల పాటు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఫలహారాలు చేశారు. పూర్ణాహుతిలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నైవేద్యం సమర్పణ, రాత్రి పట్టు మహోత్సవం, గురువారం ఉదయం గ్రామంలో ప్రధాన వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తారు. అనంతరం ఆలయంలో దేవి కల్యాణం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగిన వేతనం పడేలా పనిచేయాలి



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 05 :** ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీలు పనికి తగిన వేతనం పడాలి అంటే పనిని చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామ చెరువులో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. మాస్టర్లలో తప్పులు లేకుండా, పనిచేసిన వారి వివరాల ప్రకారమే కూలీ డబ్బులు పడే విధంగా చూడాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. ఉపాధి కూలీల డబ్బులు పనిచేసిన దానికి సరిపడే విధంగా వివరాలను సేకరించి, కూలీ డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ,టెక్నికల్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకుడు ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## యాసంగి సీజన్ వారి
## ధాన్యంపై సమీక్ష సమావేశం

– జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్






**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5.** నిర్దేశించిన లక్ష్యం మేరకు వరి ధాన్యాన్ని సేకరించి 10 శాతం విరిగిన సన్న బియ్యం పంపిణీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. యాసంగి 2023-24 సీజన్లో సన్నరకం వరి ధాన్యం పొందిన మిల్లర్లతో ఆయన మాట్లాడారు. లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లుల యజమానులు లక్ష్యాలను పూర్తి చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి సివిల్ సప్లై మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తాసిల్దార్లు, రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ఖాకీల నజర్..!

– నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ – వ్యవసాయ పోలీసు శాఖ, ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలు – ఫర్టిలైజర్ దుకాణాలలో అధికారుల తనిఖీలు






**ఎల్లారెడ్డి జూలై 5 (ప్రజా జ్యోతి)** వానాకాలం సాగు సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో నకిలీ విత్తనాలు వ్యాపారం పై అధికారులు నిలపెట్టారు. వానకాలం సీజన్లో జిల్లాలో సుమారు 5.5 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటల్యే సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. నకిలీ విత్తనాలు ఎరువులు విప్లయాలను అరికట్టడానికి జిల్లాలోని కామారెడ్డి ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, వ్యవసాయ శాఖ, పోలీసుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిఘా పెట్టారు. జిల్లాలో రైతులు రోహిణి కార్తె ముందే అక్కడక్కడ వర్షాలు కురవడంతో రైతులు దుక్కులు దున్నుకున్నారు. ఇదే అదునుగా భావించి విక్రయిదారులు నక్కలి నాసిరకం విత్తనాలు రైతులను అంటగట్టే ప్రయత్నం చేయకుండా దీంతో అధికారులు నకిలీలపై నజర్ పెట్టారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలపై రైతులకు పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచనలు చేశారు.

**వ్యవసాయ పోలీస్ శాఖ నిఘా**

వాన కాలంలో చాలా మంది రైతులు వరి పత్తి మొక్కజొన్న పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. ఇది సమయంలో అనుమతి లేని విత్తనాలు నకిలీ విత్తనాలను వ్యాపారులు మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. నకలి విత్తనాలు వల్ల దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది దీనికి అరికట్టెందుకు ప్రభుత్వం గట్టి చర్యలను తీసుకుంటుంది. వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులు ఎరువులు విత్తనాల దుకాణాల్లో విత్తనాలు పురుగుమందు స్టాకు క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. దుకాణాలకు సంబంధిత లైసెన్సు విత్తనాలు స్టాగ్ జాబితాను పరిశీలిస్తున్నారు విత్తనాలు ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రసీదు పుస్తకాలు తనిఖీ చేస్తున్నారు వారం రోజు నుంచి గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు ఏఈవోలు అవగాహన కల్పించారు. విత్తనాల ఎంపికల్లో జాగ్రత్త

నకిలీన బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచి విత్తనాలు ఎరువులు పురుగుల మందు కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు డీలర్ల సంతకంతో కూడిన రసీదు తీసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. కొనుగోలు చేసిన తేదీ విత్తనాల రకం పరిమాణం ధర, లార్డ్ నంబర్ తదితర వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయించుకుని సరిచూసుకోవాలంటున్నారు రంగురంగు ప్యాకెట్లను చూసి మోసపోవద్దని కంపెనీ విశ్వాసం విత్తనాల నాణ్యత మూలక శాతం వివరాలను పరిశీలించుకోవాలని వివరిస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసి సాగుచేసిన తదుపరి ఖాళీ విత్తనాల సంచులను పంట చేతికొచ్చి చివరి దశ వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచిస్తున్నారు. సీజన్ ప్రారంభం అవుతుండడంతో కొందరు బిల్లులు లేకుండా తక్కువ ధరలను విత్తనాలు అమ్ముతుంటారు. వారిపై వ్యవసాయ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలి విత్తనం మార్కెట్ను పెంచడం అధికంగా విత్తనాలు నమ్మకం కోసం వేద కంపెనీలు వ్యాపారులకు బహుమతులు డోర్లు ఆఫర్లను ప్రకటిస్తుండడంతో పలురు వ్యాపారులు డీలర్లు నకిలీ వ్యాపారం వైపు ముగ్గు చూపే అవకాశాలుంటాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు వివరిస్తున్నారు.

**పురుగు ముందు కొన్ని ముందు ఇలా**

వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు శాస్త్రవేత్తల సలహాలు సూచనల మీరకే పురుగుల మందు కొనుగోలు చేయాలి పురుగుమందు డెబ్బలపై డైమండ్ అధికారంలో పురుగుమందు స్థాయిని తెలిపే రంగులు ఉంటాయి. అత్యంత విషపూరితమైతే ఎరుపు రంగు విషపూరితమైతే నీలం రంగు ఒక విషపూరితమైతే ఆకుపచ్చ రంగులు గుర్తులుంటాయి. పురుగు మందులు రెండు మూడు రకాలు కలిపి వాడరాదు, వాడిన డబ్బులు సీసలను ధ్వంసం చేసి గోతిలో పూడ్చి పెట్టాలి. పురుగుమందుల వాడకానికి వినియోగించిన పాత్రలను ఇతర అవసరాలకు ఉపయోగించవద్దు. సీసా సీలు ఉందో లేదో నిర్ధారించుకోవాలి. కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తయినంతవరకు భద్రపరచాలి మొలకెత్తే దశ పూత దశలో పంటలో లోపం కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలి.

**నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసు**

వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం. వాటితోపాటు పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం. కాలం చెల్లిన ప్రభుత్వం నిషేధించిన విత్తనాలు పురుగుల మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దు. రైతులు ఎరువులు విత్తనాలు కొనేటప్పుడు దుకాణాల యజమానుల వద్ద నుంచి రసీదు తీసుకోవాలి. నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడానికి వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహిస్తున్నాం. గ్రామాల్లోకి వచ్చే విక్రయించే వారి వద్ద విత్తనాలు కొనవద్దు ఎలాంటి అనుమానం ఉన్న వ్యవసాయ పోలీస్ గ్రామాల్లోకి వచ్చే విక్రయించే వారి వద్ద విత్తనాలు కొనవద్దు ఎలాంటి అనుమానం ఉన్న వ్యవసాయ శాఖ పోలీసు 100 నంబర్ కు సమాచారం అందించాలి. ఎల్లారెడ్డి మండల పరిధిలో ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదు.

## గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5.** జూన్ 9న నిర్వహించే గ్రూపు -1 ప్రిలిమినరీ పరీక్ష పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆయన చీఫ్ సూపర్డెంట్లు,బయోమెట్రిక్ శిక్షణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. బయోమెట్రిక్ చేసే విధానంపై అధికారులతో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 4792 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. బయోమెట్రిక్ యంత్రాలు ఒక రోజు ముందు జిల్లాకు వస్తాయని, వాటిని పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు పరీక్ష సజావుగా నిర్వహించేందుకు 12 మంది చీఫ్ సూపర్డెంట్ లను, పర్యవేక్షకులను, రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అధికారులకు పరీక్షకు సంబంధించి సామాగ్రిని అందజేశారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చే మహిళ, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రమోహన్, పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## పీఎంపీ చికిత్స కేంద్రాల తనిఖీ





**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 05** ఆలూరు మండలం కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది గ్రామాలలో గల ఆర్ఎంపీ, పీఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య విస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డీ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంపీల సర్టిఫికెట్ లను మరియు ఆధార్ కార్డ్,ఫోటోలను సేకరించి పై అధికారులకు పంపించడం జరిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్ రెడ్డీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్లు, అశకర్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## 8న సిద్దిపేటలో మెగా డాన్స్ ఈవెంట్




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట రాఘవ డ్యాన్స్ అకాడమీలో గత 45 రోజులుగా సమ్మర్ క్యాంపు ఉత్సాహంగా కొనసాగించామని రాఘవ డ్యాన్స్ ఈవెంట్ ఆర్గనైజర్ బైరి గిరి అన్నారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 45 రోజులుగా కొనసాగిన సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా సిద్దిపేటలో మెగా డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నామన్నారు. సిద్దిపేట ఎన్జీవోస్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఈనెల 8న ఈవెంట్ నిర్వహిస్తున్నామని, సిద్దిపేట ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ డాన్స్ ఈవెంట్ కు పలువురు సినీ, వ్యాపార ప్రముఖులు, హాజరవుతారని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ ప్రోగ్రాం లో అద్భుతమైన నృత్య దృశ్యాలు ఆవిష్కృతం చేస్తున్నామని పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానికి, నిజాయితీకి , ప్రజలు పట్టం కట్టారు

* బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధాని మోదీపై విశ్వాసంతో ప్రజలు బీజేపీకి మద్దతుఇచ్చారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీజేపీ జై కొట్టారనిఅన్నారు. ఎంపీ ఎన్నికల్లో ప్రజలు నిజాయితీకి, ధర్మానికి, అభివృద్ధికి పట్టం కట్టారు అన్నారు. రఘునందన్ రావు గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేశారన్నారు, ఎన్ని ప్రలోభాలు చేసిన ప్రజలు రఘునందన్ రావు మద్దతు తెలిపి మెజార్టీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచందర్ రెడ్డి, విద్యాసాగర్ రావు,ఉపేందర్ రావు,గోనె మార్కండేయులు, తోడుపునూరి వెంకటేశం, నరేష్ కొత్తపల్లి వేణుగోపాల్ , , మాజీ కౌన్సిలర్ బాసంగరి వెంకట్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగుని పద్మ లింగం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి

* బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గొర్ల ఐలేష్ యాదవ్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ 5 వేల కోట్లు రూపాయలు తక్షణమే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారోజు రత్నయ్యలు సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బీసీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నమనే చెప్పే ప్రభుత్వం బీసీ పిల్లల ఉన్నత చదువుల కోసం కేటాయించే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీ విద్యార్థుల చదువులను దృష్టిలో పెట్టుకుని సంక్షేమాన్ని ఫీజు రీయింబర్స్ మెంట్ త్వరగా విడుదల చేయాలని కోరారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ బ్లడ్ అవసరం కాగా ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో రక్త దాతలు దాసరి కపిల్ మల్ వెంకట్ రెడ్డి గొడుగు నాంపల్లి ఇందూరి కనకరాజు బ్లడ్ ఇచ్చారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ జాయింట్ ట్రెజరర్ పుల్లూరు శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యవసరం ఉన్న పేషెంట్లకు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటునందుకు రక్త దాతలకు మేము అడగగానే బ్లడ్ బ్యాంకు లో నాలుగు యూనిట్ల బ్లడ్ ఇవ్వడం చాలా సంతోషం అన్నారు వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడుని అభినందిస్తున్నాను అని అన్నారు రక్తదానం చేయలి అన్నారు కార్యక్రమంలో వాసవి క్లబ్ జాయింట్ ట్రెజరారు పుల్లూరి శ్రీనివాస్ వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపెల్లి హరికిరణ్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జ్ డాక్టర్ స్వాతి పాతలజికల్, ఇమ్రాన్ ,రమేష్, లెంకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎంపీలను కలిసిన నాయకులు...





- రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు కళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్

**మనోహరాబాద్, జూన్ 05 ( ప్రజా జ్యోతి )** ఇద్దరూ ఎంపీ అభ్యర్థులు విజయం సాధించిన ఎంపీలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, ఎంపీగా విజయం సాధించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, విజయం సాధించారు. వీరిని బుధవారం రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు కళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్. ఎంపీల నివాసంలో కలిసి వారిద్దరికీ పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సన్మానించారు. బారి మెజారిటీతో గెలిచిన ఈటల రాజేందర్, రఘునందన్ రావు ల కు, శుభాకాంక్షలు తెలిపారు. వీరి నమ్మకం పై విశ్వాసంతో బిజెపి పార్టీని స్థానిక ఎన్నికలలోపు బలోపేతం చేస్తామని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. నత్తి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన బిజెపి జెండా ఎగిరేలా కృషి చేస్తామన్నారు. ప్రజలు కమలం గుర్తును గెలిపించి కేంద్రంలో మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావటానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు నాయకులకు యువకులకు పార్టీ కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది బిజెపి అని నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు.

# హుస్నాబాద్ జేఏసీ పక్షాన రాష్ట్ర, దేశ ప్రజలకు కృతజ్ఞతలు



* హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం
* నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్, జూన్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు జేఏసీ పక్షాన హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మద్దతు తెలిపినందుకు అందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, జన సమితి, జేఏసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ అప్రజాస్వామిక పద్ధతిలో బిజెపికి సహకరించటం అత్యంత హేయమైన చర్యగా పరిగణిస్తూ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ప్రజా వ్యతిరేక విధానాలతో సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో నిర్వీర్యం చేయడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి తొత్తుగా మారడం యావత్ తెలంగాణ ప్రాంతం గమనించిందన్నారు. రాబోయే కాలంలో బడుగు బలహీన వర్గాల వారు బిజెపి కుట్రలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, రాజగోపాల్ రావు, కేడం లింగమూర్తి, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, బంక చందు, మార్క అనిల్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య, మడప జయపాల్ రెడ్డి, దండి లక్ష్మి, ముత్యాల సంజీవరెడ్డి, పొన్నాల ఫ్రాన్సిస్, అయిలేని సంజీవరెడ్డి, అయిలేని మల్లారెడ్డి, ఉల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలి



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై పరీక్షల అబ్జర్వర్లు మరియు చీఫ్ సూపరింటెండెంట్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో 21 కేంద్రాలలో జరగనుందని ఈ పరీక్షలో 8223 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్ష నిర్వహణకు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను నిర్వహించడం జరిగిందని ప్రతి పరీక్ష కేంద్రంలో టీజీపీఎస్సీ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల సౌకర్యం త్రాగునీరు, మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ దరితర సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్సీ ఆదేశాల ప్రకారం పరీక్ష నిర్వహణ రోజు నిర్ణీత సమయంలోనే పరీక్ష నిర్వహించాలని పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుండి ఎవరికి బయటకు పంపడానికి వీలు లేదని అన్నారు. పరీక్ష ముందు అభ్యర్థులను పరీక్ష కేంద్రం మెయిన్ గేటు వద్ద తనిఖీలు చేయాలని, పరీక్ష హాల్లోకి వెళ్లేటప్పుడు మరొకసారి తనిఖీ చేయాలని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకురాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో లేకపోయినా, పేరు తప్పు పడిన అభ్యర్థుల నుండి అఫిడవిట్ ని తీసుకోవాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లో వారి వివరాలను సరిగా రాశారో లేదో ఇన్విజిలేటర్ల ద్వారా చెక్ చేయించాలని అన్నారు. అంద దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు సహాయకులుగా ఇంటర్మీడియట్ లేదా ఆ లోపు చదివిన వారికి మాత్రమే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, ఇందూరు కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోనును బాధితునికి అందజేసిన




రాయపోల్ ఎస్సై రఘుపతి

**రాయపోల్, జూన్ 05 ప్రజా జ్యోతి:** పోగోట్టుకున్న పోన్ ఆధునథమైన టెక్నాలజీ ఉపయోగించి బాధితునికి ఆదివారం రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అందజేశారు. వివరాలోకి వెళితె రాయపోల్ మండల కేంద్రానికి చెందిన దయ్యాల నరేష్ వడ్డేపల్లి గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో దయ్యాల నరేష్ ఫోను సుమారు 25 వేల రూపాయల ఫోను పడిపోయిందని నరేష్ రాయపోల్ పోలీసుల కు ఫిర్యాదు చేశారు. దీంతో రాయపోల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆదునాథమైన సిఈఐఆర్ టెక్నాలజీ ఉపయోగించి శుక్రవారం దయ్యాల నరేష్ పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను రికవరీ చేసి ఫిర్యాదు దారుడు నరేష్ కు ఎస్ఐ రఘుపతి సెల్ ఫోను అందజేశారు. పోలీసుల సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషిని అభినందిస్తున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్స్ కొనవద్దని ఎస్సై అన్నారు సెల్ ఫోన్ పోయిన వారు మీసేవలో దరఖాస్తు చేసి పోలీస్టేషన్లో దరఖాస్తు ఇస్తే విచారణ జరిపి వెంటనే సెల్ఫోన్ అందే విధంగా కృషి చేస్తామన్నారు. సెల్ ఫోన్ వాడతున్న వారు జాగ్రత్తగా ఉండాలని వాహనాలు నడిపేటప్పుడుసెల్ ఫోన్ మాట్లాడవద్దని అన్నారు ప్రజల కోసం పోలీసులు పని చేస్తున్నారని ప్రజలు కుడా శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకరం అందించాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**జగదేవపూర్, జూన్ 5(ప్రజాజ్యోతి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బీసీఐ ప్రాజెక్ట్ దేశ్ పాండే ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ రాజేందర్ మాట్లాడుతూ...వ్యవసాయంలో ఉపయోగించిన పురుగుమందు డబ్బాలను మరియు సింథటిక్ బ్యాగులను పునరుద్ధీకరించాలని, రసాయన మందుల వాడకాన్ని తగ్గించాలని, రోజు వారీ జీవితంలో నిత్య అవసరాల కొరకు సాంప్రదాయ ఉత్పత్తులైన మట్టి కుండలను, స్టీల్ పాత్రలను వాడాలని తెలియజేయడం జరిగినది. ఇలా చేయడం వలన కొంత మేరకు పర్యావరణ రక్షించవచ్చు. కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వస్తువులను తగ్గించి, కాలుష్యాన్ని, జీవవైవిధ్యాన్ని మెరుగుపరచవచ్చని బీసీఐ రైతులకు,కో ఫార్మర్స్ కు, రైతు కూలీలకు అవగాహన కల్పించారు. అలాగే రైతులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజేందర్ గారు, కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, ఫీల్డ్ ఫెసిలిటేటర్లు తప్పెట్ల కర్ణాకర్, దుబ్బాసి రమేశ్, తప్పెట్ల రాములు, మరియు పంచాయతీ సెక్రటరీ, అంగన్ వాడి టీచర్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



## రఘునందన్ రావు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**జగదేవపూర్, జూన్ 05(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ మరియు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ నాయకులు బుధవారం హైదరాబాదులో గల బిజెపి పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ లో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు మరియు విజయాన్ని అందించిన ప్రతి ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. రానున్న రోజుల్లో మెదక్ అభ్యర్థిగా గెలిపించిన మెదక్ వాసులందరికీ సేవ చేయడానికి మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో కొట్టాల మల్లేష్ , కొంతం సుధాకర్, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సిద్దిపేట(నంగునూర్) ప్రజాజ్యోతి :** నంగునూర్ మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన బొల్లు ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బొల్లు ఎల్లయ్య కుటుంబానికి గ్రామస్తులు గ్రామ నాయకులు 21,000 వెయ్యి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బెదురు తిరుపతి, నాయకులు బొల్లు తిరుపతి,చిలుకల తిరుపతి, నకిర్త రాజమల్లు, బొల్లు రవి, కాచగోని నరసింహులు గౌడ్, బెదురు మల్లేశం, బొల్లు అంజి తదితరులున్నారు

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలి

* డిఆర్డిఏ శ్రీనివాసరావు

**మెదక్ ప్రజాజ్యోతి :** జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని ఏపీఎంలను డిఆర్డిఏ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఏ కార్యాలయంలో ఏపీఎంలతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంకు భారీగా కావలసిన క్లాతు కట్ చేయించుకుని కాజా బటన్లు వేయించుకొని ఎనిమిదో తేదీ లోపు సంబంధిత హెడ్మాస్టర్లకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి , డిపిఎం మోహన్ కెనడి, ప్రకాష్ ,ఏపీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**చేర్యాల ప్రజాజ్యోతి:** జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ వచ్చే విధంగా కృషి చేసినందుకు జనగాం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## రఘునందన్‌రావును ఘనంగా సన్మానించినబిజెపి నాయకులు

**రాయపోల్ జూన్ 5 (ప్రజా జ్యోతి):** గత నెల మే 13 న జరిగిన లోకసభ ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడగా మెదక్ పార్లమెంట్ సభ్యులుగా బిజెపి పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపొందడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి దౌల్తాబాద్ మండల మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు అన్నారు. బుధవారం రఘునందన్ రావు నివాసంలో మర్యాదపూర్వక కలసి బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి నీలం మధు ముదిరాజ్, బిజెపి పార్టీ నుంచి మాధవనేని రఘునందన్ రావు పోటీ చేశారు. త్రిముఖ పోటీలో బిజెపి అభ్యర్థి మాధవినేని రఘునందన్ రావు గెలుపొందారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశానికి బిజెపి పార్టీయే రక్షణ అని ప్రజలు నమ్మారు. కాబట్టే ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టారు. ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మెదక్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మెదక్ నియోజకవర్గం ప్రజలు రఘునందన్ రావుకు అవకాశం కల్పించారు. కాబట్టే ఆయన గెలుపొందడం జరిగిందన్నారు. మెదక్ నియోజకవర్గానికి కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అన్ని రంగాలలో అభివృద్ధికి రఘునందన్ రావు కృషి చేస్తారని తెలిపారు. ఇటీవల జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో దుబ్బాక నియోజకవర్గంలో రఘునందన్ రావు ఓడిపోయినప్పటికీ మెదక్ ఎంపీగా గెలిపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు

పరిగి, జూన్ 05 : (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణ కేంద్రంలోని అనాధ ఆశ్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జన్మదిన వేడుకలు





ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పుట్టిన రోజును ఇలా ఆశ్రమంలో చేసుకోవడం చాలా ఆనందకరంగా ఉందని భగవంతుడి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని అనాధ ఆశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టి20 న్యూస్ ఛానల్ రఫీ బాయ్, రమేష్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ నాయక్, సందీప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులలో అధికారులు సక్సెస్

-అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఆర్డీవో శ్రీనివాసరావు

తాండూర్ జూన్ 5 ప్రజా జ్యోతి:- తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల 10-చేవెళ్ల పార్లమెంటు సాధారణ ఎన్నికలలో విధులు నిర్వహించిన అన్ని శాఖల అధికారులను తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల



కమిషన్ ఆదేశానుసారం ఎన్నికల విధులను అప్పగించిన ప్రతి అధికారి వారి బాధ్యతను గుర్తించి విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

అందులో ముఖ్యంగా తాండూర్, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ తహసిల్దార్లతో పాటు ఏ.ఓలు సెక్టార్ అధికారులు , మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ సిబ్బంది, ఎఫ్ఎస్ టి బృందం , ఎస్ ఎస్ టి బృందం , విఎస్టీ బృందం , వివిటి బృందం , అకౌంటింగ్ , ఏఈఓ బృందాలు వేరువేరుగా వారికి అప్పగించిన విధులను బాధ్యతగా గుర్తించి పూర్తి చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికి అన్ని మండలాల తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి ధన్యవాదములు తెలియజేస్తూ అభినందించారు . అదేవిధంగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అన్ని విషయాలను మీడియాకు తెలియజేసేందుకు సహకరించిన అధికారులను ఆర్డిఓ శ్రీనివాసరావు ప్రశంసించారు.

## విలేఖరి కుటుంబానికి అండగా ఉంటా

-ప్రభుత్వ సహాయం కోసం కృషి చేస్తా

-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూర్ జూన్ 5 ప్రజా జ్యోతి:- తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలానికి చెందిన ఓ పత్రిక విలేఖరిగా పనిచేస్తున్న సైమన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అక్కడి వైద్యులతో మాట్లాడి విలేఖరి సైమన్కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే విలేఖరి సైమన్ కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్యం కోసం ఆర్థిక సహాయం చేశారు . ఇప్పటివరకు వైద్యం కోసం చేసిన ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు . పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే తో పాటు బషీరాబాద్ మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్ వడ్డే హనుమంతు,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నీట్‌లో అత్యధిక మార్కులు సాధించిన లెనీనను అభినందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి జూన్ 05(ప్రజా జ్యోతి): నీట్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన(548) లెనీన ను వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అభినందించారు. వికారాబాద్ మధు కాలనీకి చెందిన మల్లేష్ భాగ్యమ్మ దంపతుల కూతురు లేనిన హైదరాబాదు మాదాపూర్ లో బైపీసీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఇటీవల ప్రకటించిన నీటి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించడంతో కుటుంబ సభ్యులతో కలిసి స్పీకర్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రసాద్ హాస్పిటల్స్ లో వృద్ధుడి గుండె కవాటానికి చికిత్స

ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ ప్రక్రియలో చికిత్స విజయవంతం

శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి):

గుండె జబ్బుతో బాధపడుతున్న 79 ఏళ్ల వృద్ధుడికి ప్రసాద్ హాస్పిటల్స్‌లో ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టీఏవీఐ) ప్రక్రియలో విజయవంతంగా చికిత్స చేశారు. ఈ రోగికి అత్యవసరంగా గుండె వాల్వ్ చికిత్స అవసరం. ఇటువంటి వారికి సాధారణంగా బైపాస్ సర్జరీ చేస్తారు. అయితే,రోగి వయస్సు పరిగణలోకి తీసుకుంటే ఇది ప్రమాదకరం. అందుకే ప్రసాద్ హాస్పిటల్‌లోని కార్డియాలజిస్టు వైద్యులు సంపత్, సాయి కృష్ణతో కూడిన బృందం వాల్వ్ ను చికిత్స చేయడానికి మినిమల్లీ ఇన్వాసివ్, పేషెంట్ ఫ్రెండ్లీ అయిన టీఏవీఐ విధానాన్ని ఉపయోగించారు. ఈ విధానంలో విజయవంతంగా చికిత్స చేశారు. దీంతో బైపాస్ సర్జరీ ని నివారించగలిగారు. చికిత్స అనంతరం రోగి కోలుకుంటున్నారు. రెండు రోజులలో డిశ్చార్జ్ చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుమా ప్రసాద్ మాట్లాడుతూ ట్రాన్స్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ అనేది శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం అన్నారు. ఇది తక్కువ ప్రమాదకరమన్నారు. రోగి మెలకువగా ఉన్నప్పుడు చేయడం,పెద్ద కోతలు లేకుండా చేయడం దీని ప్రత్యేకత అన్నారు. ఈ చికిత్స విధానంలో త్వరగా కోలుకుంటారని చెప్పారు. చాలా మంది రోగులు రెండు




రోజుల్లో తిరిగి వెళ్లిపోవడం ఈ ప్రక్రియలో సాధ్యమన్నారు. హైదరాబాద్‌లో ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో ప్రీమియం హెల్త్‌కేర్ ను అందించే నాలుగు ఆసుపత్రుల నెట్‌వర్క్ అన్నారు. ఇది వేగంగా విస్తరిస్తుందని తెలిపారు.

## పచ్చని చెట్లని పెంచుదాం -పర్యావరణాన్ని రక్షిద్దాం

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూన్05 (ప్రజాజ్యోతి):

శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ %ఀ% చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణం పై అవగాహన కల్పించాలనే సంకల్పంతో కరపత్రాలను డోర్ స్టికర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించే సంస్కృతి మనది మానవునికి ప్రకృతియే ప్రథమ గురువు చరాచర సృష్టియే ప్రకృతి తల్లి, తండ్రి, గురువు దైవాలుగా పూజించే సంస్కృతి మనది వారి ఆగ్రహానికి గురి అయితే మనుగడకు భవిష్యత్తుకు ఆటంకాలు తెచ్చి పెట్టుకున్నట్టే అని అన్నారు. ముఖ్యంగా పారిశ్రామీకరణ వలన వ్యర్థ పదార్థాల విడుదల ప్లాస్టిక్ తయారీ అధికమౌతుంది ఇకనుండి అయిన ప్లాస్టిక్ వాడకాన్ని మనం తగ్గించినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి సోషల్ వెల్ఫేర్ %ఀ% చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు,సీనియర్



నాయకులు లింగారెడ్డి, రమేష్,ప్రభాకర్ రెడ్డి,శివ బాలరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో 'రెసోనెన్స్' విద్యార్థుల ప్రభంజనం

- 715 మార్కులతో సిద్ధార్థ్ టాప్ - 13 మందికి 700 పైగా మార్కులు

శేరిలింగంపల్లి,జూన్ 05 (ప్రజాజ్యోతి): నీట్ పరీక్షలో రెసోనెన్స్ విద్యార్థులు చరిత్ర సృష్టించారు. రెసోనెన్స్ నిబద్ధతకు ఈ అపూర్వమైన ఫలితాలే నిదర్శనం. రెసోనెన్స్



విద్యార్థి సిద్ధార్థ్ వి గౌడ 'నీట్ 2024'లో 715/720 మార్కులు సాధించారు. ఆలిండియా ర్యాంకింగ్స్‌లో 143 వచ్చింది. 13 మంది విద్యార్థులు 700 పైగా మార్కులు సాధించారు. ప్రత్యేక విభాగంలో తెలుగు విద్యార్థి షణ్ముఖ్ 54 ర్యాంకు %ఀ% వంశిక 184 ర్యాంకు పొందారు. హైదరాబాద్ విద్యార్థులు 75% నీట్ 2024లో అర్హత సాధించారు. రెసోనెన్స్ హైదరాబాద్ క్యాంపస్‌లలో చదివిన ప్రతి ముగ్గురు విద్యార్థులలో ఒకరు ఈ ఏడాది మెడికల్ సీటు పొందబోతున్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రెసోనెన్స్ అనేది నీట్, జేఈఈ ఇతర ఇంజినీరింగ్, మెడికల్ ఎంట్రన్స్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లకు జాతీయంగా ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ అన్నారు. ఈ ర్యాంకులతో చాలా సంతోషంగా ఉన్నామన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి రెసోనెన్స్ ఈ చిన్న సహకారం అందిస్తుందన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. గత 23 ఏళ్లుగా ఈ ప్రత్యేక కోచింగ్‌ను అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించిన చరిత్ర రెసోనెన్స్ సొంతమన్నారు. ఆరేళ్లుగా తెలుగు విద్యార్థులతో కలిసి పని చేస్తుందన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించడంలో రెసోనెన్స్ ముందు ఉందన్నారు.

## అగిన పీర్జాదిగూడ అవిశ్వాసం " క్రిమినల్ కేసే అడ్డంకా"...?

- మళ్ళీ తేది వచ్చేది ఎప్పుడో

- పదిహేను రోజులుగా బ్యాంకాక్ లో మేయర్ శిబిరం

- దించే ప్రయత్నంలో వ్యతిరేక వర్గం

మేడిపల్లి జూన్5 ప్రజాజ్యోతి

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారని కార్పొరేటర్ ఆమర్ సింగ్ అన్నారు. కేవలం తన అక్రమాలు



ఆయన వర్గమే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆగింది. పూర్తి వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఆయన వర్గీయులు బుధవారం నాడు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది.

**అవిశ్వాసానికి క్రిమినల్ కేసే అడ్డంకా?**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గీయులు బుధవారం నాడు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ అనూహ్యంగా మేయర్ పై కార్పొరేటర్లు పెట్టిన చీటింగ్ కేసు నమోదు కావడంతో సీరియస్ గా తీసుకున్న న్యాయస్థానం కేసు పుర్వపరాలు తెలిసే వరకు అవిశ్వాసం పట్టోద్దని న్యాయ స్థానం సూచించింది.

**అసలేం జరిగింది....**

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను 14 మంది కార్పొరేటర్లు 06 మే రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నోటీస్ అందించారు. అయితే రెండు రోజుల అనంతరం కార్పొరేషన్ అభివృద్ధి కోసం సంతకాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వాడుకున్నారని ఆరోపిస్తూ మే 7 న నాలుగురు కార్పొఅయ్యాయి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వ్రాతపూర్వకంగా లేఖ అందచేశారు. కానీ కలెక్టర్ సదరు లేఖను పరిగణలోకి తీసుకోలేదు దీంతో కార్పొరేటర్లు న్యాయ స్థానాన్ని ఆశ్రయించి కలెక్టర్ కు సదరు సంతాకలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఐపీసీ 420 కేసు నమోదు చేశారు. కేసు నమోదు మేరకు సదరు కేసు పూర్వపారాలు తేలే వరకు ఏలాంటి అవిశ్వాసం పెట్టవద్దని మేడ్చల్ కలెక్టర్ నుండి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి అందుకే బుధవారం నాడు జరగాల్సిన అవిశ్వాసం నిలిచిపోయింది.

**మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి..**

**ఆమర్ సింగ్, కార్పొరేటర్**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఎక్కడ బయటకు వస్తాయానే ఆందోళనరో మేయర్ అనేక అక్రమ పద్దతులకు పాల్పడుతున్నరని అందులో భాగంగానే కార్పొరేటర్లను నాయనో భయానో మచ్చిక చేసుకుని టూర్ ల పేరితొ ఇ కాలయాపన చేస్తున్నారని మేయర్ గా జక్క వెంకట్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలపై త్వరలోనే విచారణ జరుగుతుందనే అశభావం వ్యక్తం చేశారు.



**నిబంధనలకు విరుద్దంగా అవిశ్వాసం ఆపేశారు...**

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

సభ్యులందరూ తమ అభీష్టం మేరకే అవిశ్వాసం తీర్మానం నోటిస్ పై సంతకాలు చేశారని కానీ కావాలనే కొందరు సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి తనపై తప్పుడు సంతకాలు చేశారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. కలెక్టర్ తనకు లేని అధికారాలను ఉపయోగించి అవిశ్వాస తీర్మానం లేకుండా చేశారని. అదే సమయంలో తప్పుడు కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తున్నారని వాపోయారు. పీర్జాదిగూడ లో జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే మాకు న్యాయం జరుగుతుందనే ఆశిస్తున్నామని అన్నారు.



## స్మశాన వాటికను వెంటనే పూర్తి చేయాలి

బషీరాబాద్ మే 05 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న స్మశాన వాటికను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టు పై



ఒత్తిడి తీసుకువచ్చి వర్షాకాలంలో పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని బషీరాబాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, పవన్ ఠాకూర్, ఆర్ఎంపీ డాక్టర్ జయరాం, సిద్దు,నరేష్ చౌహన్, విశ్వనాథం,రాము,సైబన్న, కలిసి బషీరాబాద్ ఎంపీడీవో, బషీరాబాద్ జిపి ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది.

## మెరుగైన వైద్య సేవలు అందించండి

వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

బషీరాబాద్ 05 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామానికి చెందిన సైదప్ప(సైమన్) తెలుగు ప్రభ రిపోర్టర్ కు మెరుగైన వైద్యం అందించాలని తాండూర్





ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. తెలుగు ప్రభ రిపోర్టర్ సైమన్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శివకుమార్,జిల్లా యూనియన్ నాయకుడు రామ్ రెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నివాసంలో కలిసి వైద్యం కోసం సహకార అందించాలని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆసుపత్రికి వచ్చి సైమన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా తీశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు వైద్యం కోసం తన వంతు తక్షణ సహాయంగా నగదు అందించారు. వైద్యం పూర్తయిన తర్వాత సీఎం సహాయనిధి నుంచి పూర్తిస్థాయి డబ్బులు వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్డే హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి రోడ్డు పక్కన ఇంటిలోకి దూసుకెళ్ళిన లారీ..

పరిగి, జూన్ 05 : (ప్రజా జ్యోతి)

పరిగి మండలం గడసింగాపూర్ గ్రామం జాతీయ రహదారి పై మంగళవారం రాత్రి కొడంగల్ వైపు వెళ్తున్న బిఆర్ నెం. ఏపి26వై 7778



లారీ ని డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం తో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఇంటిలోకి దూసుకెళ్ళింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ వెంటనే సిబ్బందితో వెళ్లి పలు సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. ప్రమాదానికి గురైన లారీని జెసిబి ల సహాయంతో తొలగించారు. ఈ ప్రమాదంలో ఎవరు గాయపడలేదని, డ్రైవర్ అజాగ్రత్తగా లారీ ని నడపడం తో డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ తెలిపారు.

## రైతులకు నష్టపరిహారం అందిస్తాం

కొడంగల్ జూన్ 6 ప్రజా జ్యోతి న్యూస్ ::

బుధవారం కొడంగల్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏడి శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో



సమావేశం నిర్వహించారు సమావేశానికి జిల్లా అధికారి గోపాల్ హాజరై రైతులతో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ మాట్లాడుతూ కొడంగల్ లో ని ఓ ప్రముఖ ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేసిన విజయదుర్గ వరి విత్తనాలతో నష్టపోయినా రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

విజయ దుర్గ కంపెనీ వరి విత్తనాలు రైతుల పంట దిగుబడి రాకపోవడంతో కొడంగల్ పట్టణంలోని ప్రముఖ ఫర్టిలైజర్ షాప్ యజమాని రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే ఫర్టిలైజర్ షాపుపై తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏవో లావణ్య , పలువురు ఏఈవోలు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు






**జమ్మికుంట,జూన్5( ప్రజా జ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు రెవెన్యూ పరిధిలోని ఎర్రగుట్ట సమీపంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ - ఇండియా వారి నవక్రాంతి ఉత్పత్తిదారుల సౌజన్యం తోని భారత సుస్థిర యాజమాన్య పథకం, యస్.యల్.ఎం ప్రాజెక్టు ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీడ్ బాల్ వేసే కార్యక్రమం, సెక్రిగేషన్ షెడ్ కి వానపాములు,వేస్ట్ డి కంపోజర్,ట్రైకోడెర్మ ని అందజేసి వారికి అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా బీసీఐ మేనేజర్లు మహేందర్,సాయి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు నరకడం, రసాయన ఎరువులు విచక్షణ రహితంగా వాడడం, పంట అవశేషాలను కాల్చడం వంటి చర్యల వలన వాతావరణం లో గ్రీన్ హౌస్ గ్యాస్ ల మోతాదు పెరగటం వలన వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు.. ఈ పరిస్థితుల్ని అరికట్టేందుకు రిజనరేటివ్ అగ్రికల్చర్ పద్దతులు అయిన చెట్లను నాటడం, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని, జీవామృతం లేదా వేస్ట్ డి కంపోసర్ వినియోగించి నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ,కొయ్యకాళ్ళని నెలలో కుళ్ళింపచేస్తు పర్యావరణాన్ని కాపాడాలి అని, తమకి గత 3 సంవత్సరాలుగా సహకరిస్తున్న మర్రివానిపల్లి, సిరిసేడు గ్రామ పంచాయితీ సర్పంచ్ లకు, పంచాయతీ సెక్రెటరీలకి, ఇతర సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు. సిరిసేడు పంచాయతీ సెక్రెటరీ అంకూస్ మాట్లాడుతూ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి బీసీఐ, యస్. యల్ .ఎం ప్రాజెక్ట్ సిరిసేడు, మర్రివానిపల్లి గ్రామ పంచాయతీ లు పరస్పర సహకారంతో వాతావరణాన్ని, జీవవైవిద్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో మర్రివానిపల్లి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్, బీసీఐ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

# రికార్డ్ బ్రేక్ చేసిన ఎంపీ బండి సంజయ్

- వరుసగా రెండోసారి పార్లమెంట్‌కి ఎన్నిక
- టపాసులు కాల్చి,స్వీట్లు పంపిణీ
- మట్ట పవన్ రెడ్డి బిజెపి నాయకులు



**జమ్మికుంట, జూన్5( ప్రజా జ్యోతి):** కరీంనగర్ పార్లమెంటు బీజేపీ ఎంపీ బండి సంజయ్ గత రికార్డులను బ్రేక్ చేసి అధిక మెజార్టీ తో గెలిచి సరికొత్త రికార్డు సృష్టించారని బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి అన్నారు..ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు సప్పులతో గ్రామంలో తిరుగుతూ టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు..ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఇప్పటి వరకు గెలిచిన వారిలో అత్యధిక ఓట్లతో 2లక్షల25వేల209 ఓట్లతో గెలిచి ఎంపీగా బండి సంజయ్ సరికొత్త రికార్డు నమోదు చేసారని కొనియాడారు. గతంలో ఇక్కడ 2014లో బిఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ 2లక్షల5వేల 7 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. 2006లో జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్ 2లక్షల1వేల582 ఓట్ల ఆధిక్యతను అందుకోగా రెండు రికార్డ్స్ బ్రేక్ చేశారని అన్నారు.ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి వరుసగా రొండోసారి పార్లమెంటులో అడుగుపెట్టడాన్ని ఒక భారతీయ జనతా పార్టీ నికార్సైన కార్యకర్తగా గర్విస్తున్నాం అని తెలిపారు. సంజయ్ గెలుపు కోసం కనగర్తి గ్రామం నుండి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి,బండి రాజు,రామంచా సంపత్,దురిశెట్టి ఓంకార్,ఈరబోయిన సతీశ్,మట్ట సుధాకర్ రెడ్డి,దేవునూరి కిరణ్, వట్టెపల్లి శరత్ చంద్ర,కంచం రాజయ్య,బండి ఐలయ్య,భాస్కర్, పోలూ సంపత్,సప్పిడి సతీశ్,జీడి మహేందర్, వేముల అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**ప్రజ జ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జున్ 05** ప్రతిఒక్క పౌరుడు విధిగా మొక్కలు నాటలి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని కిషన్ బాగ్ లో మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి చెట్లను పెంచడమేనని అన్నారు అందుకోసం ప్రతిపౌరుడు తమ యొక్క పుట్టినరోజు కానీ మరి ఇతరత్రా సందర్భాల్లో మొక్కలను వారి గుర్తుగా నాటలన్నారు అనంతరం మున్సిపల్ సిబ్బందిచే మొక్కలు నాటే ప్రతిజ్ఞ చేయించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్ జూనియర్ అసిస్టెంట్లు సురేందర్, రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు వునుకొండ మధు తదితరులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా బుధవారం సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గౌడ్ సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంలో మరిన్ని ఉన్నత పదవులను ఆశించాలని కోరారు ఈ కార్యక్రమంలో బండి మల్లికార్జున్ తో పాటు గౌడ సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో డిగ్రీ కళాశాల అధ్యాపకుడి మృతి



**జమ్మికుంట,జూన్5 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులకు విద్యాబోధనే వృత్తిగా భావించి గత 10 సంవత్స రాలుగా హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రవేటు పాఠశాలలో, జూని యర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యా పకునిగా పనిచేస్తున్న గాజుల రఘు గత రెండు నెలల క్రితం అనారోగ్యం బారిన పడి హైదరా బాదు లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించాడు... రఘుకు భార్య, రెండు సంవత్సరముల కొడుకు, ఒక సంవత్సరం కూతురు ఉన్నారు. ప్రస్తుతం సింగపూర్ లోని వీ .ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న రఘు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు,వి. ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: వి. వి.ఎన్. హనుమకుమార్ అధ్యాపకులు రఘు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బాబ్లీ ప్రాజెక్టు కేసులో విచారణకు హాజరైన ఎమ్మెల్యేలు



**సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజాజ్యోతి)** మహారాష్ట్రలోని బిలోలి స్టేషన్ కోర్టులో బాబ్లీ కేస్ విషయంపై బుధవారం విచారణకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్టు నిర్మించి నీళ్లు రాకుండా చేయడంతో 2010 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ ఎమ్మెల్యేలు అందరం కలిసి ఆందోళనకు దిగడం జరిగిందని అన్ని బాబ్లీ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే వరకు కదలకుండా మేమందరం ఉండడంతో మహారాష్ట్ర పోలీసులు మాపై ఇలాంటి ఛార్జ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఆ కేసు విచారణలో భాగంగా ఏళ్ల తరబడి మా వాదనలు వినిపించడం జరుగుతుందని అని అన్నారు ఇలాంటి కేసులు తమపై ఎన్ని మోపిన ప్రజల కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.

# జీవితంపై విరక్తితో యువకుని ఆత్మహత్య

- చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య
- పట్టణ సీఐ వరంగంటి రవి



**జమ్మికుంట, జూన్5( ప్రజా జ్యోతి):** చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంట మండలం వెంకటేశ్వర్లపల్లిలో చోటు చేసుకుంది..జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి, మృతిని తండ్రి పొలాసాని సంపత్ రావు తెలిపిన వివరాల ప్రకారం పొలసాని కార్తిక్ 26 సంవత్సరాలు హైదరాబాదులో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తూన్నాడని, గత ఆదివారం రోజు తిరుపతి కి పోదామని రమ్మంటే తనకు లీవ్ దొరకదు రాను మీరు పోయి రండి అని చెప్పడం తో కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి పోయామని, తిరుపతిలో ఉన్నప్పుడు తన కొడుకు ఫోన్ చేసి అత్యవసరం గా 50 వేల రూపాయలు కావాలని ఆడిగడని,తిరుపతి నుండి మేము రాగానే డబ్బులు సర్దుబాటు చేస్తానని చెప్పామని, బుధవారం ఉదయం సుమారు 5:30లకు పొలసాని సాగర్ రావు ఫోన్ చేసి కార్తీక్ రాత్రి ఏదో పురుగుల మందు తాగి ఇంటిముందు మంచం మీద చనిపోయి పడి ఉన్నాడని తెలిపగా ఇంటికి వచ్చాక మృతిని బావ కార్తిక్ ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నందున అప్పు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి పోతునట్లు అందులో ఉన్నట్లు తెలిపారు..ఇదే విషయమై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు.

# ఆసుపత్రులలో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన

- స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి శ్రీనివాస్



**ప్రజా జ్యోతి ప్రతినిధి పెద్దపెల్లి, జూన్ -05:** జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని సాయి వంశీ, ఆర్కే హాస్పిటల్స్ నందు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ఎండి. ప్రవీణ్ కుమార్, హోం గార్డు ఎండి. అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ

- సక్సెస్ ఫుల్‌గా గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించాలి
- నిబంధనలపై అవగాహన ఉండాలి
- 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలి
- చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వద్దు
- పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
- జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి
- మొబైల్‌తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**జమ్మికుంట, జూన్5( ప్రజా జ్యోతి):** ఈనెల 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను అధికారులు సక్సెస్ ఫుల్ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు దృష్ట్యా చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని మహిళా డిగ్రీ కళాశాలలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపరిండెంట్లు అబ్జర్వర్లు టీజీపీఎస్సీ నిబంధన లను క్షుణ్ణంగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆ మేరకు జాగ్రత్తగా గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ నెల 9న ఉదయం 9 గంటల వరకే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని తెలిపారు. 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని చెప్పారు. ఉదయం 10:30 గంటల నుంచి ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు కళాశాలల పరీక్ష కేంద్రాల్లో అనవసరమైన వ్యక్తులు పరీక్ష రోజున ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఏ చిన్న తప్పు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత ఓఎంఆర్ షీట్లు, హాజరైన అభ్యర్థుల సంఖ్య తేడా రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షకు రెండు రోజుల ముందే సెంటర్ల దగ్గర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని తెలిపారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయో లేదో ఒకరోజు ముందే చూసుకోవాలని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు కేంద్రాల్లో కనిపిస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అభ్యర్థుల సిట్టింగ్ ఆరేంజ్మెంట్లు పక్కాగా నిర్వహించాలని, ఇబ్బందు లు పడకుండా చూడాలని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డీ శ్రీలక్ష్మి, కొండగట్టు జేఎన్టీయూ ప్రొఫెసర్ బీ సతీష్ కుమార్, కలెక్టరేట్ సూపరిండెంట్ కాళీ చరణ్, పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు అబ్జర్వర్లు పాల్గొన్నారు..

# భీరన్న పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ జూన్ 5 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో బుధవారం శ్రీ బీరన్న పట్నాల మహోత్సవాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కుర్మ సంఘం ఆరాధ్య దైవమైన శ్రీ బీరన్న ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పులి అనూష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 09 మంది మావోయిస్టులు అరెస్ట్.

భద్రాచలం,జూన్ 05, ప్రజాజ్యోతి : చతిస్గడ్, బీజాపూర్ జిల్లా,ఫర్సెగఢ్ మరియు మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 05.00 లక్షల రివార్డు కలిగిన ఏ సి ఎం సభ్యుడు ,05 మంది మిలీషియా సభ్యులతో సహా మొత్తం 09 మంది మావోయిస్టులు అరెస్ట్.9 మంది





మావోయిస్టులు పోలీస్ స్టేషన్ ఫర్సెగఢ్ మరియు మద్దెడ్‌ల వేర్వేరు విచారణలలో అరెస్టు చేయబడ్డారు, వారు హత్య, ఐఇడిని నాటడం, రహదారిని కత్తిరించడం, కరపత్రాలు ఉంచడం మరియు లెవీ వసూలు వంటి సంఘటనలలో పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఫర్సెగఢ్ వాహనంలో ఐ ఈ డీ పేలుడు ఘటనలో పాల్గొన్న ఐదుగురు నిందితులు మిలీషియా సభ్యులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 10,000 రూపాయల రివార్డు ప్రకటించారు.మద్దెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమన్‌పల్లి–బందెపర మధ్య జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో పేలుడు పదార్థాలతో 04 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, అరెస్టయిన మావోయిస్టులో మద్దెడ్ ఏరియా కమిటీ సభ్యుడు కూడా ఉన్నారు.జిల్లాలో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా ఫర్సెగఢ్ మరియు మద్దెడ్ పోలీస్ స్టేషన్‌లలో వివిధ ప్రాంతాల నుండి 09 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో చేపట్టిన సోదాల్లో సోమన్‌పల్లి, బండేపర రహదారిపై 04 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు, మోర్టార్, సేఫ్టీ ఫ్యూజ్, జిలెటిన్ స్టిక్, ప్రభుత్వ వ్యతిరేక కరపత్రం, నిషేధిత మావోయిస్టు సంస్థ బ్యానర్‌ను స్వాధీనం చేసుకున్నారు. 15/05/2024న ఫర్సెగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో, 05 మంది మావోయిస్ట్ నిందితులు మాండెం–కుప్రేల్ నుండి పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఫర్సెగర్ వాహనంపై దాడి చేసి దాడికి పాల్పడ్డారు. పట్టుబడిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ.10,000 రివార్డు ప్రకటించారు.అరెస్టయిన మావోయిస్టుపై పోలీస్ స్టేషన్ మద్దెడ్ మరియు పోలీస్ స్టేషన్ ఫర్సెగఢ్‌లో చట్టపరమైన చర్యలు తీసుకున్న తర్వాత, అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌పై గౌరవనీయమైన కోర్టు ముందు హాజరుపరిచారు.

## నాణ్యతమైన విత్తనాలను విక్రయించాలి

టేకులపల్లి, జూన్ 5, ప్రజాజ్యోతి: రైతులకు నాణ్యవంతమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఎరువుల షాపుల నిర్వాహకులకు జిల్లా వ్యవసాయ



శాఖ అధికారి వేల్పుల బాబురావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో విత్తన నిల్వలు, బిల్లు పుస్తకాలు, రైతు వారి రిజిస్టర్, ఎరువుల వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. వానాకాలానికి సంబంధించిన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి యందు రైతులకు జీలుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎడిఎ జి. లాల్ చంద్, ఎఓ. అన్నపూర్ణ, ఎఈఓ ఓపి. రమేష్, ఎం. ప్రవీణ్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం.

ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.

ముదిగొండ జూన్05(ప్రజా జ్యోతి)
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఐసిడిఎస్ ముదిగొండ సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి బుధవారం అన్నారు. ప్రపంచ పర్యావరణ



దినోత్సవం సందర్భంగా ముదిగొండ మండల పరిధిలోని మేడేపల్లి రెండవ అంగన్వాడి కేంద్రంలో బుధవారం టీచర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత ద్వారా మానవాళికి మంచి ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించి మొక్కలు నాటడం, పెంచడం ద్వారా అహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణ తో పాటు స్వచ్ఛమైన గాలిని పిలుస్తామన్నారు. మనం నిత్యజీవితంలో వాడే వస్తువులు పదార్థాల వలన కాలుష్యం విడుదలై వాతావరణం కలుషితమవుతుంది కాబట్టి మనమందరం విరివిగా మొక్కలు నాటడం,చెట్లను పెంచడం ద్వారా భావితరాల వారికి కాలుష్యం బారిన పడకుండా చూడొచ్చు అన్నారు. మన చుట్టూ ఉన్న వాతావరణం మెరుగుపరచడానికి మా పూర్తి మద్దతును అందజేస్తామని తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మొహమ్మద్ అలీ, ఆయా కాంతమ్మ తల్లులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్ల నిరీక్షణకు తెర..!

- -నెరవేరిన దండు సారయ్య (సారిక) కోరిక...
- -పవన్ కళ్యాణ్ గెలుపుకై పూజలు, హెూమాలు
- -అస్సాంలోని శ్రీ కామక్య అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు
- -ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ ప్రభంజనం
- -కూటమి విజయంలో కీ రోల్
- -త్వరలో పవన్ ను కలవనున్న దండు సారయ్య (సారిక)

ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి: మనిషి ఏదైనా అనుకుంటే సాధించడం సులువనేది జనసేన అధినేత




పవన్ కళ్యాణ్ నిరూపించాడని శివ శక్తి దండు సారయ్య ( సారిక) అంటున్నారు. గత మూడేళ్లుగా ఇల్లందు ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డుకు చెందిన శివ శక్తి దండు సారయ్య (సారిక ) నిరీక్షణ, పట్టుదల, వివిధ రకాల ప్రయత్నాలకు తెర పడిందనే చెప్పొచ్చు. అంతేకాకుండా శివ శక్తి దండు సారయ్య (సారిక ) కృషి నెరవేరింది.

2021 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అస్సాంలోని శ్రీ కామక్య అమ్మ వారి సన్నిధిలో ప్రత్యేక పూజలతో పాటు హెూమాలు, అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. శివ శక్తి దండు సారయ్య (సారిక ) పూజలు ఫలించి ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన భూమిక పోషించి, కూటమి ఏర్పాటులో కీ రోల్ గా నిలిచి, అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఎంతగానో తొడ్పాడు అందించాయనే వాస్తవం. ముఖ్యంగా కూటమి పోత్తు భాగంగా జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలలో ఆ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘన విజయం సాధించడం వల్ల శివ శక్తి దండు సారయ్య (సారిక ) త్వరలోనే



జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలవనుంది. శివ శక్తి దండు సారయ్య (సారిక ) చేసిన పూజలు, హెూమాలు, అన్నప్రసాద కార్యక్రమాలు అన్ని పవన్ కళ్యాణ్ దృష్టిలో ఉండడం విశేషం. శివ శక్తి దండు సారయ్య (సారిక ) నేరుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలవనుండడంతో ఎలాంటి విషయాలపై మాట్లాడడం జరుగుతుందోనన్న చర్చ ఇల్లందులో జోరుగా జరుగుతుంది.

## మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో అవగాహన కల్పించాలి : ఐటిడీఏ పిఓ

భద్రాచలం,జూన్ 05, ప్రజాజ్యోతి : ఆదివాసి గిరిజన గ్రామాలలో అక్కడక్కడ వర్షాలు పడుతున్నందున ఇంటి పరిసరాలలో ,డ్రైనేజీలలో ,వీధులలో వర్షపు నీరు నిలువ ఉన్నచోట దోమలు వృద్ధి చెంది దోమ కాటు వలన మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున నీరు నిల్వ ఉండకుండా గిరిజన కుటుంబాలు తగిన జాగ్రత్తలు తీసుకోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఉండాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలో దోమలు వృద్ధి చెందే పరిసరాలలో దోమల మందు పిచికారి చేయాలని, అలాగే ప్రతి ఇంటిలోపల దోమల మందు చల్లే సమయంలో సంబంధిత సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించి దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయాలని, అందుకు గిరిజన ప్రజలు తప్పనిసరిగా సిబ్బందికి సహకరించాలని అన్నారు. టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చినవారు ప్రైవేట్ హాస్పిటల్ కి మరియు ల్యాబ్ కి వెళ్ళినట్లయితే అధిక ఫీజులు వసూలు చేసే అవకాశం ఉన్నందున, వ్యాధులు ప్రబలిన గ్రామాల యొక్క సమాచారం వైద్య శాఖ వారికి



అందించినట్లయితే ఆయా గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందిస్తారని అన్నారు. సంబంధిత వైద్య సిబ్బంది పట్టణ ప్రాంతాలలో టైర్లు పంచర్లు వేయు షాపులను గుర్తించి, వారికి ముందుగానే నోటీసు అందించి పాత టైర్లు లేకుండా చూడాలని, అలాగే సురక్షితమైన మంచినీళ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఆశ వర్కర్, ఏఎన్ఎం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, నీటి కలుషితం వల్ల కలరా, డయేరియా నీళ్ల విరోచనాల వంటి వ్యాధులపై గిరిజన కుటుంబాలకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని, వీధులలో ఏర్పాటు చేసిన తోపుడు బండ్లపై ఆహార పదార్థాలు దుమ్ము, ధూళితో ఉండటం వల్ల అలాంటి ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, మలేరియా, పచ్చకామెర్లు తదితర వ్యాధులు ప్రబలుతాయని, అలాగే భోజనం హెూటల్స్ మరియు దాబాల్లో మాంసాహారం, కుళ్ళిన ఆహార పదార్థాలు తినడం వల్ల వ్యాధులు సంక్రమిస్తాయని గిరిజనులకు తెలియజేస్తూ, అటువంటి నాసిరకమైన ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా వైద్య సిబ్బంది గిరిజనులకు తెలియజేయాలని ఆయన అన్నారు.

## ఈవీఎంల భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి
ఇవిఎం ల భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం, వివిప్యాట్ గోడౌన్ లో లోకసభ సాధారణ ఎన్నికల ఇవిఎం లను, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి గదులకు సీళ్ళు వేశారు. ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల్లో వినియోగించిన కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా ఆయా గదుల్లో భద్రపరచారు. వివిప్యాట్లను మొదటి అంతస్థులోని హాల్లో సెగ్మెంట్ల వారిగా భద్రపర్చారు. రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెగ్మెంట్ తహశీల్దార్లు ఇవిఎం యంత్రాలను లెక్కపెట్టి సరిచూసుకొన్నారు. అనంతరం



జిల్లా కోశాగార స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన స్టాట్యూటరీ కవర్లు, వివిప్యాట్ స్లిప్పులు, ఇవిఎం పేపర్లు, 17–సి, పీవో డైరీ తదితర పత్రాల భద్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సిహెచ్. స్వామి, రాంప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తుళ్ళూరి బ్రహ్మయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. నాగరాజు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, స్వతంత్ర్య అభ్యర్థులు టి. సోగ్రామ్ నాయక్, బి. సునీల్ నాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలుస్తా: తాండ్ర వినోద్ రావు

ఖమ్మం ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి.
బీజేపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ కమల వికాసం కోసం అహరహం శ్రమిస్తానని పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు చెప్పారు. బీజేపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఖమ్మం ప్రజలతో ఉండి ఎప్పటికి వారికి సేవ చేయాలని తాను వచ్చానని, ఎన్నికల



ఫలితాలతో సంబంధం లేకుండా అనునిత్యం వారితో మమేకమై ఉంటానని చెప్పారు. డబ్బు ప్రభావం ఎక్కువగా ఉన్నా, ఖమ్మం ప్రజలు 1.18 లక్షల ఓట్లు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా కృషి చేస్తామని తెలియజేస్తూ కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించిన రామ సహాయం రఘురామి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు.

గత మూడు నెలలు గా నా వెన్నంటే ఉండి నా గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం, జన సేన, ఎం ఆర్ పీ ఎస్ క్యాడర్ కు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, సీనియర్ నాయకులు, గెంటెల విద్యాసాగర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి, దానియకుల వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వసూళ్లపై చర్యలు ఉంటాయా?

**మోనార్క్ డబ్బులు ఇచ్చేనా?**
**కష్టజీవుల కష్టం తినటం సబవేనా?**
**బెదిరింపులతో కార్మికుల నోరు నొక్కిది ఎవరు?**

కల్లూరు జూన్ 05(ప్రజా జ్యోతి) : మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కొంతమంది పారిశుద్ధ కార్మికుల నుండి 5 వేల రూపాయలు ఒక్కొక్కరి దగ్గర వసూలు చేసిన ఆరోపణలు వచ్చాయి. చెత్తాచెదారం ఎత్తుతూ పని చేసే కష్ట జీవుల వద్ద దోచుకోవటం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వారి కష్టాన్ని ఈ విధంగా దోచుకోవటం పై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పచాయతీ తీర్మానాల కోసం అధికారుల పేరు చెప్పి వసూలు చేసిన ఆ డబ్బులు పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నాన్చుడి ధోరణి ప్రదర్శించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులే గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేయించారనే ప్రచారం గ్రామంలో



బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు.దీనికి తోడు ఈ మోనార్కు ఎవరు చెప్పిన వినడు వినే పరిస్థితిలో లేడనే అధికారులు చేతులెత్తేశారా అన్న ప్రచారం గ్రామంలో జోరుగా జరుగుతున్నది.కంటి తుడుపు చర్యగా చేస్తున్న పనిలో నుండి విధుల నుంచి తప్పించి వేరే పనిలో పెట్టడం ఇది దేనికి సంకేతం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇతను ఒకవేళ డబ్బులు వసూలు చేయకపోతే ఎందుకు చేసే పని నుండి తప్పించి ఉంటారని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.విధుల నుంచి మార్చినప్పుడు పరిశీలించగా అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని అనుమానాలు బలంగా రేకెత్తిస్తున్నాయి.ఇది ఇలా ఉండగా విచారణ చేయవలసిన అధికారులు నేటి వరకు అక్రమ వసూళ్లపై ఎటువంటి విచారణ జరపకుండా వారి యొక్క డబ్బులు ఇప్పించకుండా నాన్చుడి దోరణలో వ్యవహరించడం కష్టజీవుల కష్టం తినడం సబబేనా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇది దేనికి సంకేతమని ఆలోచించవలసిన ఆవశ్యత ఎంతైనా ఉన్నది.పారిశుద్ధ కార్మికులు నిజాలు బయటకు చెప్పకుండా బెదిరింపులతో నోరు నొక్కుతుంది ఎవరు అంటూ అది తేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే తేటతెల్లమవుతుంది.కాయ కష్టం చేసుకునే కార్మికుల నోటి కాడ కూడు లాక్కొనే నీచమైన దుస్థితికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా ఇలా వ్యవహరించడం సబబేన అంటు తోటి సిబ్బంది తమ ఆవేదన బయటపడకుండా వ్యక్త పరుస్తున్నారు.అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ మోనార్కై చర్యలు ఉంటాయా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారు వేసి చూడాల్సిందే.

**మండల పంచాయతీ అధికారి వివరణ**

అక్రమ వసూలు పై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అని మండల గ్రామ పంచాయతీ అధికారి సురేష్ బాబును వివరణ కోరగా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తో వెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## జూన్ 9న జరిగే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి
జూన్ 9న నిర్వహించు గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్–1 పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9న ఉదయం 10–30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయన్నారు. గ్రూప్– 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే అంచనా వేసి వాటిని పరిష్కరించాలని, జిల్లాలో జూన్ 9న జరుగనున్న గ్రూప్– 1 ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 18 వేల 403 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్ లను తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ షీట్ పై ముందు గానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలో, అదే విధంగా భవనం వద్ద ఐడెంటిటీ అధికారులను నియమించాలని, ప్రతి అభ్యర్థిని పూర్తి స్థాయిలో చెక్ చేయాలని, మహిళలను పరిశీలించేందుకు మహిళా సిబ్బంది, ప్రత్యేక కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేకపోతే గెజిటెడ్ అధికారి లేదా అభ్యర్థి పూర్వపు విద్యాసంస్థచే ధ్రువీకరించిన లేటెస్ట్ ఫోటో అతికించి, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి



సెల్ ఫోన్ అనుమతి ఉండదని, అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని రావడానికి వీలులేదని , చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి సైతం సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో సెల్ ఫోన్ డిపాజిట్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణ సిబ్బంది, అభ్యర్థుల ఫోన్ లు భద్రపరచాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కోసం ప్రత్యేక ఇన్విజిలేటర్ లను నియమించాలని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి, పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9.00 గంటల కల్లా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 10.00 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని ఆయన అన్నారు. అభ్యర్థులు షూస్ వేసుకొని పరీక్షకు రావద్దని, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని అన్నారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు గేట్ మూసివుంటుందని, పరీక్ష ముగింపు సమయం తర్వాత అభ్యర్థులను వెళ్లుటకు అనుమతిస్తారని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. పరీక్ష ప్రారంభ సమయంలో లాంగ్ బెల్, ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఒంటి గంటకు పరీక్ష ముగుస్తుందని, పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు తప్పని సరిగా వెనక్కి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని, ప్రతి హాల్, ప్రాంగణం పూర్తిగా తనిఖీ చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 13 ఫ్లయింగ్ స్క్వాడ్, 52 మంది శాఖాధికారులు, 184 మంది గుర్తింపు అధికారులు నియమించినట్లు ఆయన అన్నారు. ఇన్విజిలేటర్ల హాళ్ళ కేటాయింపు పరీక్ష రోజు ఉదయం 9.30 గంటలకు లాటరీ ద్వారా చేపట్టాలని ఆయన అన్నారు. ఇన్విజిలేటర్ల కు అభ్యర్థులు బంధువులు ఎవరు ఆ కేంద్రంలో పరీక్షా వ్రాయుట లేరనే ధ్రువీకరణ తీసుకోవాలన్నారు. సీనియర్ జిల్లా అధికారులను ఫ్లయింగ్ స్క్వాడ్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6.00 గంటల కల్లా సిబ్బంది కేంద్రంలో రిపోర్ట్ చేయాలన్నారు. ప్రతి పరీక్షా హాల్లో సీటింగ్ అరేంజ్మెంట్ కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, అభ్యర్థి అభ్యర్థి కి మధ్య కనీసం 4 ఫీట్ల దూరం వుండేలా సీటింగ్ ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రం ప్రవేశం, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, ఒక హాల్లో సిసి కెమెరాల ఏర్పాటుచేయాలన్నారు. పరీక్షా హాల్ బయటి వైపు ఉన్న కిటికీల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా చర్యలు పకడ్బందీగా చేయాలని ఆయన అన్నారు. గ్రూప్–1 పరీక్షలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, చిన్న పొరపాటు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు సజావుగా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జాన్ బాబు, ఎస్బీఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎస్పీ

గద్వాల్ (ప్రజా జ్యోతి) జూన్ 05: జోగులాంబ గద్వాల జిల్లా ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "మన భూమి" అనే నినాదంతో "జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ రితిరాజ్, మొక్కలు నాటడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు భూముల పునరుద్ధరణ,ఎడారీకరణ మరియు కరువును తట్టుకోవడం మన



భవిష్యత్తు. పోరాడుతున్న దేశం కోసం భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరువును తట్టుకోవడంపై దృష్టి పెట్టాలని, ఈ భూమి మీద కరువు రాకూడదు అంటే చెట్లు ఉంటే ఎలాంటి ఎడారిగా మారదు చెట్లు లేనప్పుడే ఈ భూమి మీద ఎడారి అనేది ఏర్పడుతుంది ఆ ఎడారి ద్వారా ఈ భూమ్మీద జీవిస్తున్న ప్రతి మనిషికి కష్టాలు పాలవుతారు,ఈ భూమ్మీద ఎలాంటి రోగాలు లేకుండా మనము ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు కూడా చెట్లు నాటాలి ఆ చెట్ల నుంచి వచ్చేటటువంటి ఆక్సిజన్ ను మనకు అందినప్పుడే మనం ఆరోగ్యంగా ఉండగలము ఈ చెట్లు లేకనే మనం అనేకమైనటువంటి రోగాల బారిన పడి నాశనమైపోతున్నాం అని తెలపడం జరిగింది.

ఇది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి మరియు పునరుద్ధరించడానికి ప్రపంచ పిలుపు,ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవసరం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్.పి నరేందర్ రావు, ఆర్ ఐ వెంకటేష్,గద్వాల్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,అర్ ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ బాల భవన్ వేసవి శిక్షణ ముగింపు వేడుక లు

హైదరాబాద్ జూన్ 5, (ప్రజా జ్యోతి)

జవహర్ బాల భవన్ లో సమ్మ ర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇం దులో పాల్గొన్న చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలు భరత నాట్యం, కూచిపూడి నాట్యం, చేస్తూ ప్రేక్షకులను ఎంతో ఆక ట్టుకున్నారు. చిన్నారులు ఎం తో చలాకిగా





నృత్య ప్రదర్శనలు ఇస్తూ ప్రశంసలు తోపాటు బ హుమతులను, అందుకున్నా రు. బాల భవన్ నిర్వాహకులు గత 45 రోజులుగా సమ్మర్ క్యాంపు కోసం అన్ని ఏర్పాట్లు చేసి వసతులు కల్పించి విజ యవంతంగా ముగింపు కార్య క్ర మ వేడుకలు నిర్వహించారు. లైబ్రేరియన్ కొమ్ము వరలక్ష్మి చి న్నారులకు కావలసిన వసతు లన్నీ ఏర్పాటు చేసి వారిని మ రింత ప్రోత్సహించి చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమా లు ఆకట్టుకునేలా చేశారు.బాల భవన్ నిర్వాహకుల నిర్విరామ కృషి వల్ల సభా ప్రాంగణంలో కా ర్యక్రమం కన్నుల పండువుగా సాగింది. వక్తలు ప్రశంసలు కురి పించారు. ఇందులో కప్పరి కిష న్, ధనలక్ష్మి, వరలక్ష్మి, రాజేశ్వ రి, జ్యోతి, శైలజ విజయలక్ష్మి లలిత కుమారి, జనని తదితరు లు పాల్గొన్నారు. సంచాలకులు విజయలక్ష్మి పాల్గొని చిన్నారు లను ఆశీర్వదించి, చదువు తో పాటు కళలను కూడా నేర్చు కుని విజ్ఞానం వినోదం పెంపొం దించుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు బ హుమతులను అందజేశారు.

## మహారాష్ట్రలో బిజెపి వైఫల్యం

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పదవి నుంచి తనను తప్పించాలని పార్టీకి విజ్ఞప్తి చేశారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే బాధ్యత




తనకు అప్పగించాలని తన రాజీనామా లేఖలో పార్టీ అగ్రనాయకత్వాన్ని కోరారు. ఈ రోజు ఉదయం ముంబైలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బివానుఖులే అధ్యక్షతన ఆ పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఆ క్రమంలో ఈ ఎన్నికల్లో బీజేపీ అతి తక్కువ సీట్లు గెలుచుకుంది... అలాగే ఓటింగ్ శాతం కూడా భారీగా తగ్గింది... ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 23 స్థానాల్లో విజయం సాధించింది. కానీ ఈ సారి అంతకు మించి సీట్లు గెలుచుకోక పోగా 14 సీట్లకు ఎందుకు కోత పడిందనే అంశాలపై ఈ సమావేశంలో వాడి వేడిగా చర్చ జరిగింది. అదీకాక ఈ ఏడాది నవంబర్ తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తనను డిప్యూటీ సీఎం పదవి నుంచి తప్పించాలంటూ పార్టీ అగ్రనాయకత్వానికి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాజీనామా లేఖ పంపారు. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ 9 స్థానాల్లో నెగ్గింది. ఇక కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో, శివసేన ఉద్ధవ్ ఠాక్రే 9 స్థానాల్లో, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ 8 స్థానాల్లో గెలిచింది. అయితే 2019 లోక్ సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో బీజేపీ 23 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే.

# ఏ పదవి దక్కేనో..!?



మొదటిపేజీ తరువాయి..

సమయంలో మంత్రి పదవి వస్తుందని ఆశతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎదురుచూస్తూ వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి తన భార్య కోమటిరెడ్డి లక్ష్మీని పోటీలో నిలబెట్టాలని యోచించారు. కానీ కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఒప్పించి టీపీసీసీ ఉపాధ్యక్షుడు అయినా చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. ఆ సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటికి వచ్చి తప్పనిసరిగా మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కానీ లేదంటే టిపిసిసి అధ్యక్ష పదవి గాని ఇవ్వడానికి హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది. అందువల్లనే రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసే యోచనను విరమించుకున్నట్లు ప్రచారం జరిగింది. భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బుజస్కందాలపై బరువు బాధ్యతలను మోపారు. పార్లమెంటు కు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని నియమించారు. దీనితో భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాలికి బలపం కట్టుకొని విస్తృత ప్రచారం చేశారు. అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలను, కాంగ్రెస్ మిత్రపక్షమైన సిపిఐ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తూ సభలు, సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీని ఒక్కతాటిపైకి తీసుకువచ్చారు. నియోజకవర్గాలలో సైతం మెజార్టీ రావాలంటూ అంతర్గత పోటీలు పెట్టారు. ఎన్నికలకు ముందు టిఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీల నుంచి నాయకులను కార్యకర్తలను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొంటూ వారికి దీటుగా సమాధానాలు ఇస్తూ ముందుకు సాగారు. కార్యకర్తలకు నాయకులకు పరిచయం లేని చామల కిరణ్ కుమార్ రెడ్డిని వెంట తీసుకొని విస్తృత ప్రచారం కల్పించారు. ఎక్కడ అలసత్వం వహించకుండా పార్టీని ముందుకు నడిపించి భువనగిరి పార్లమెంటు స్థానం నుంచి 2 లక్షల 22 వేల కు పైగా ఓట్ల మెజార్టీని సాధించి రాజగోపాల్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను పాటించి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి లేదంటే పిసిసి అధ్యక్ష పదవి లో ఏదైనా ఒకటి ఇవ్వాలని మునుగోడు ప్రాంత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నారు. వెనుకబడిన మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఈ సమయంలోనే రాజగోపాల్ రెడ్డికి పదవి ఇవ్వడం సముచితమని ప్రజలు భావిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందా లేదా అన్నది వేచి చూడాల్సిన అంశంగా మారింది.

మునుగోడులో కాంగ్రెస్ కు ఓట్లు తగ్గినా మెజార్టీ పెరిగింది

గత అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల కంటే పార్లమెంటు ఎన్నికల్లో 11 వేల ఓట్లు తక్కువ వచ్చాయి. కానీ మెజార్టీ మాత్రం అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో 14 వేల ఓట్లకు పెరిగాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి 1,19వేల పైచిలుకు ఓట్లు రాగా 40 వేల మెజార్టీతో గెలుపొందారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మునుగోడు నియోజకవర్గంలో 1 లక్ష 8 వేల పైచిలుకు ఓట్లు పోలయ్యాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ మాత్రం 54 వేలకు చేరుకున్నది. భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం తుంగతుర్తి లో 63 వేల ఓట్ల మెజారిటీ లభించగా, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో అతి తక్కువగా పదివేల ఓట్ల మెజార్టీ మాత్రమే కాంగ్రెస్ కు లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మునుగోడు నియోజకవర్గం లో 79 వేల పైచిలుకు ఓట్లు రాగా, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 35 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. బిజెపి పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 22 వేల ఓట్లు రాగా, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో 55 వేల ఓట్లను సాధించగలిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సాధించిన ఓట్ల నుంచి సగం ఓట్లు పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి బదిలీ అయినట్లుగా స్పష్టమవుతున్నది.

## భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో దశ తిరిగిన కాంగ్రెస్

- భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ సరికొత్త చరిత్ర
- మొత్తం 36 శాసనసభ నియోజకవర్గాల్లో పాదయాత్ర
- 25 అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలుపు
- పాదయాత్ర సాగిన 6 లోక్ సభస్థానాల్లో హస్తం జయకేతనం
-రాష్ట్ర కాంగ్రెస్ చుక్కానిగా నిలిచిన ఉప ముఖ్యమంత్రి భట్టి

ఖమ్మం ప్రతినిధి జూన్ 5 ప్రజా జ్యోతి.

సీఎల్పీ నాయకుడిగా భట్టి విక్రమార్క చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దశదిశను మార్చేసింది. అప్పటి వరకూ స్థబ్దుగా ఉన్న కాంగ్రెస్.. ఒక్కసారిగా జూలు విదుల్చుకుని కదన రంగంలోకి దూకి... కేసీఆర్ ప్రభుత్వాన్ని నిట్టనిలువునా కూల్చేసింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొత్తంగా 36 నియోజకవర్గాల్లో సాగితే.. అందులో 25 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ జయకేతం ఎగరేసింది. తరువాత 6 నెలలకు జరిగిన సార్వత్రిక లోక్ సభ ఎన్నికల్లోనూ పాదయాత్ర జరిగిన అన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరేసింది. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జరిగిన ఖానాపూర్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుస్నాబాద్, వర్ధన్నపేట, వరంగల్ వెస్ట్, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, జెడ్చెర్ల, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, దేవరకొండ, నాగార్జున సాగర్, నల్గొండ, నకిరేకల్, కోదాడ, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్లు, అలాగే లోక్ సభ నియోజకవర్గాలైన పెద్దపల్లి, వరంగల్, భువనగిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, ఖమ్మంలో కాంగ్రెస్ జయబావుటా ఎగరేసింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు.. పదేళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని సైతం చక్కదిద్దే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. వేల కోట్ల ఆర్థిక లోటును అధిగమిస్తూ.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీల రూపంలో రూ.26,374 కోట్లను చెల్లించారు. అంతేకాక..



ఒక వైపు అప్పులు, వడ్డీలు చెల్లిస్తూనే సంక్షేమాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నారు. రైతు భరోసాకు రూ.5,575 కోట్లు, చేయూత పేరుతో ఇస్తున్న పింఛన్లకు రూ.3840 కోట్లు, ఇలా అన్నింటికి కలిపి ఈ నాలుగు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 66,507 కోట్లను వెచ్చించారు. ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర కాంగ్రెస్ ను ముందుండి నడిపించిన.. భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా ఆర్థిక, విద్యుత్ శాఖల సారథిగా.. వాటిని అంతే సమర్థవంతంగా నడిపిస్తూ.. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

## 17వ లోక్‌సభ రద్దు

మొదటిపేజీ తరువాయి..

జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను' అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరుణంలో, కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నరేంద్ర మోదీ బుధవారం ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఆయన రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా సమర్పించారు. అలాగే, 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. రాష్ట్రపతి దీనిని అంగీకరించి, తాత్కాలిక ప్రధానమంత్రిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము మధ్య భేటీకి సంబంధించిన దృశ్యాలు వెలువడ్డాయి. ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి ముందు ప్రధాని మోదీ తన రాజీనామాను అధ్యక్షుడు ముర్ముకు సమర్పించారు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోదీ, ఈ సాయంత్రం జరిగే ఎన్డీఏ కూటమి సమావేశంలో మరోసారి ఆయన్ను పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. జూన్ నెల 7వ తేదీన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్డీఏ కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 263 స్థానాలు దక్కాయి. ఎన్డీఏ 272 సీట్ల మ్యాజిక్ ఫిగర్ దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కూటమి నేతలు కోరబోతున్నారు. జూన్ నెల 8వ తేదీన మరోసారి మోదీ దేశ ప్రధానిగా ప్రమాణం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిజానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 294 సీట్లతో మెజారిటీ వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. దీంతో ఎన్డీయే మిత్రపక్షాలు తప్పుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాంటి పరిస్థితి వస్తే మళ్లీ ఎన్డీయే అధికారంలోకి రావడం కష్టమే. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. అయితే ఇరువురు నేతలు మాత్రం ఇప్పటికే ఎన్డీయేతోనే ఉంటామనే సంకేతాలు ఇచ్చారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సమావేశంలో పాల్గొనేందుకు దాని మిత్రపక్షాల ప్రముఖ నేతలు ఢిల్లీ చేరుకున్నారు. నితీష్ కుమార్ కూడా ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఢిల్లీకి బయలుదేరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటు, తదుపరి వ్యూహంపై చర్చించనున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ పూర్తిగా ధీమాగా ఉంది. ఈ కారణంగానే జూన్ 7న పార్లమెంట్ హౌస్‌లో ఎన్డీయే ఎంపీలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈరోజు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలను సమీక్షించడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై చర్చించారు.

## ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు,



అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

### కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపిని
## గెలిపించాయి

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్లు కోల్పోలేదు.. కాంగ్రెస్‌కి రాజకీయ ఐక్యత లేదు.. కాంగ్రెస్ వామపక్షాలకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ వారికి కాంగ్రెస్ టికెట్లు ఇచ్చి తప్పు చేసింది.. ఎక్కడైతే బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారో వాళ్ళే ఓడిపోయారు అంటూ నారాయణ ఆరోపించారు.క, ఏపీలో చంద్రబాబు ముందుగా జగన్ కు ధన్యవాదాలు చెప్పాలి అని సీపీఐ నారాయణ అన్నారు. జగన్ ఇంటికి వెళ్లి బాబు



విష్ చేయాలన్నారు. అందరికంటే జగన్ ఎక్కువ కష్ట పడ్డాడు.. వామపక్షాల ఓట్ల శాతం పెరిగిందన్నారు. అలాగే, ఏపీలో ఎవరికి అంతుపట్టని ఫలితాలు వచ్చాయి.. గెలిచిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ కు అభినందనలు.. కాగా, జగన్ మీద ఉన్న వ్యతిరేకత ఎన్డీయే కూటమికీ కలిసి వచ్చింది అన్నారు. మోడీకి చంద్రబాబు, నితిష్ కుమార్ లేక పోతే ప్రధాని కాలేడూ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఖచ్చితమైన ప్రతిపాదన చంద్రబాబు కేంద్ర దగ్గర పెట్టాలి..విభజన హామీలు నెరవేర్చుకోవాలి.. ఏపీకి ఫండ్స్ ఇప్పించుకోవాలి.. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేలా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలి.. గత ప్రభుత్వం చేసిన పొరపాటును చంద్రబాబు గుణపాఠంగా తీసుకోవాలని నారాయణ చెప్పారు.

### నోట్లకట్టలతో దొరికిన దొంగ
## రేవంత్..

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డి కి మెదక్ గురించి ఎందుకు..? అని, హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావు..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా..'ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీనే. రఘునందన్ రావు జై



తెలంగాణ అని రోడ్డు ఎక్కినోడు, ఉద్యమంలో పాల్గొన్నాడు. రఘునందన్ రావుపై మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా. హరీష్ రావు నాకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలి. నీలం మధు హరీష్ రావు శిష్యుడు కాదా..? నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డి కాదా..? నీలం మధును హరీష్ రావు, రేవంత్ రెడ్డి కలిసి బకరాను చేశారు అని ఆయన అన్నారు. తెలంగాణ పౌరుషం ఉంటే.. 25 రోజుల్లో కేసీఆర్, హరీష్ రావును రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించాలని, రఘునందన్ రావు గురించి మాట్లాడే తప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు రఘునందన్ రావు. రేవంత్ రెడ్డి కన్న రెండు ఆకులు ఎక్కువే చదివా అని ఆయన వ్యాఖ్యానించారు.

## 14 అంటిరి కదా.. ఇప్పుడేమైంది..?

మొదటిపేజీ తరువాయి..

డీకే అరుణ అన్నారు. ఇకపోతే సిఎం సొంత జిల్లాలో ఓటమి చెందారని అనినారు. మోడీ నాయకత్వాన్ని ప్రజలు విశ్వసించి ఓటేశారని, అందుకే తామె 8 సీట్లు గెలిచామని అనినారు. కేంద్ర మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయడం లేదని.. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని చెప్పారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు .. ఇప్పుడేమైందని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాజీనామా చేసి తప్పుకోవడం కాదని.. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలైనందుకు సీఎం పదవి నుంచి రేవంత్ వైదొలగాలన్నారు. భారాస ఆత్మబలిదానం చేసుకుని భాజపాను గెలిపించిందని రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఓడిపోతే అభివృద్ధి జరగదని చెప్పారు. అక్కడ ఆయనే అభ్యర్థిలా వ్యవహరించారు. కొందరు నేతలు కర్ణాటక నుంచి వచ్చి ఎన్నికల్లో డబ్బులు పంచారు. రాష్ట్రంలో భాజపాకు 10 సీట్లు వస్తాయని అంచనా వేశాం.. కానీ 8కి పరిమితం అయ్యాం. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికీ మోదీ అభివృద్ధి నినాదం వెళ్లింది. భాజపాను అడ్డుకునేందుకు రిజర్వేషన్లు తీసేస్తారంటూ రేవంత్ తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంతో ఇక్కడి ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరించాలని డీకే అరుణ అన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967